www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 131 | ఆదివారం | 09, మార్చి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి జిల్లాలో
విలేకరులు కావలెను:

వార్త వేదిక సూర్య దినపత్రికలో పనిచేయుటకు యాదాద్రి భువనగిరి, భువనగిరి రూరల్, అడ్డగూడూరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, రాజపేట, బొమ్మలరామారం, గుండాల, సంస్థాన్ నారాయణపురం, ఆత్మకూర్, రామన్నపేట, ఆలేరు మండలాలలో పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

పూర్తి వివరాలకు సంప్రదించగలరు.

సెల్: 9985389183, 7386949183



## రేవంత్.. అప్పుందని తెలియదా?

- తెలంగాణలో పది జాతీయ రహదారులు ప్రారంభానికి సిద్ధం
- సోనియా, రాహుల్, రేవంత్ ఇచ్చిన హామీలతో తమకు సంబంధం ఏమిటి?
- బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 08(వార్త వేదిక సూర్య): తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణాలపై కేంద్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తుందని ఇప్పటికే రూ. 6,280కోట్లు ఖర్చు చేశామని, ఉత్తర ప్రాంత రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి రూ. 18,772 కోట్లతో అంచనాలు సిద్ధం చేశామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం భూములు అందజేస్తే మిగిలిన నిర్మాణాలు కూడా త్వరగా నిర్మాణాలు పూర్తి అవుతాయన్నారు. భూముల అందజేతలోనే జాప్యం జరుగుతుందని వివరించారు. మిగతా 2లో..

## మహిళా సంఘాలకు రైస్ మిల్లులు... గోదాములు

- గురుకులాలకు మహిళా సంఘాల నుంచి పౌష్టికాహారం సరఫరా
- కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా మహిళా సంఘాలను తీర్చిదిద్దుతాం..
- మహిళా సంఘాల బలోపేతంతోనే 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ
- ఇందిరమ్మ శక్తి.. ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకుంటా...
- పంట ఎండినా.. ప్రమాదాలు జరిగినా పైశాచిక ఆనందం పొందుతున్న బీఆర్ఎస్ నేతలు
- ఇందిరా మహిళా శక్తి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఇందిరా మహిళా శక్తి పాలసీ ఆవిష్కరణ

హైదరాబాద్,మార్చి 08(వార్త వేదిక సూర్య): రాబోయే రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రైస్ మిల్లులు, గోదాములు ఏర్పాటు చేసే బాధ్యతను రాష్ట్రప్రభుత్వం, తాను తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఐకేపీ కేంద్రాల్లో మహిళా సంఘాల కొనుగోలు చేసే వడ్లను ఆ గోదాముల్లో నిల్వ చేయడంతో పాటు మిల్లింగ్ చేసి రాష్ట్ర ప్రభుత్వానికి, ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పచెబుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. ఐకేపీ కేంద్రాల నుంచి వడ్లు తీసకుంటున్న కొందరు మిల్లర్లు పందికొక్కుల్లా వాటిని కాజేస్తున్నారని, వాటిని తిరిగి ఇవ్వడం మిగతా 2లో..





## అదానీ, అంబానీలతో వ్యాపారంలో మహిళలు పోటీపడేలా కార్యాచరణ

- ఆడబిడ్డలను వంటింటి కుందేళ్లు కాదు
- వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,మార్చి 08(వార్త వేదిక సూర్య): మహిళా విశ్వవిద్యాలయానికి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకోవడం తెలంగాణకు గొప్ప కీర్తి.అంతర్జాతీయ స్థాయి యూనివర్సిటీలతో ఈ యూనివర్సిటీ పోటీ పడాలి. అన్ని రంగాల్లో మహిళా యూనివర్సిటీ విద్యార్థులు రాణించి రాజీవ్ గాంధీ కలల్నినిజం చేయాలి. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుంది. అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నా.

మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలబడుతున్నారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టం. మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నా. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించాం. ఆడబిడ్డలను వంటింటి కుందేళ్లు కాదు.. వారు వ్యాపార వేత్తలుగా రాణిస్తారని ప్రభుత్వం వారిని ప్రోత్సహిస్తోంది.

అదానీ, అంబానీలతో వ్యాపారంలో మహిళలు పోటీపడేలా కార్యా చరణ తీసుకుంటున్నాం. రెండున్నరేళ్లలో యూనివర్సిటీలో నిర్మాణాలు పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు ఇస్తున్నా. నిధులకు ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత నాది. చదువుల్లో రాణించి రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాల్సిన బాధ్యత మీది.





## ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైంది

- చివరి 50 మీటర్లలో సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు
- ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటాం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

నల్లగొండ,మార్చి 08(వార్త వేదిక సూర్య): ఎస్ఎల్‌బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైందని, ఈ సొరంగం 14 కిలోమీటర్ల మేర ఉందని, చివరి 50 మీటర్లలో మిగతా 2లో..

## మహిళలు... శక్తి స్వరూపాలు!

- స్త్రీలను అత్యంత గౌరవిస్తూ అభ్యున్నతికి పాటుపడే ఏకైక పార్టీ బీజేపీ
- రాష్ట్రపతి, ఆర్థిక మంత్రిగా మహిళలకు బాధ్యతలు అప్పగించిన పార్టీ బీజేపీ
- మహిళా సాధికారతను చేతల్లో చూపుతున్న మహనీయుడు మోదీ
- 'మహిళా శక్తి' అంటే పెద్దపెద్ద ప్రకటనలు, ప్రసంగాలకే పరిమితమవడమా?
- మహిళలకు ప్రతినెలా రూ.2,500లు హామీ ఏమైంది?
- తులం బంగారం, స్కూటీ హామీలు ఎటు పోయినయ్?
- బెల్టు షాపుల నిర్మూలన వాగ్దానం ఏమైంది?
- తెలంగాణ మహిళలు రాణిరుద్రమదేవి వారసులు
- మభ్యపెట్టే పాలకులకు కర్రు కాల్చివాత పెట్టడం తథ్యం
- కాంగ్రెస్ సర్కారుకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరిక



హైదరాబాద్, మార్చి 08(వార్త వేదిక సూర్య): అమ్మవారి శక్తి స్వరూపాలు... సృష్టికి మూల కారకులు... కుటుంబాన్ని, సమాజాన్ని కంటికి పాపలా కాపాడుతున్న స్త్రీమూర్తులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. సృష్టిలో ఏమీ ఆశించకుండా పిల్లల ఎదుగుదలకు జీవితాన్నే త్యాగం చేసేది తల్లి మాత్రమే. అక్కాచెల్లెళ్ల రూపంలో, భార్యగా తోడునీడగా నిలిచేది స్త్రీ మూర్తులే...ఒక్క మాటలో చెప్పాలంటే స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మహిళా దినోత్సవం నాడు మాత్రమే మహిళలను పొగిడి... ఆ తరువాత మిగతా 2లో..




## తెలంగాణ ప్రయోజనాల కోసమే ఎంపీల భేటీ

- ఇది పొలిటికల్ మీటింగ్ కాదు
- ఎంపీలకు సమాచారం మొత్తం ఇస్తాం
- కేంద్రం నుంచి నిధులు రాబట్టడమే భేటీ లక్ష్యం
- కేంద్రం నుంచి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున బకాయిలు
- ప్రజా భవన్‌లో ఎంపీల సమావేశం అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు


హైదరాబాద్, మార్చి 08(వార్త వేదిక సూర్య): కేంద్రం నుంచి రాష్ట్రానికి రావలసిన వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు సంబంధించి అనుమతులు, నిధులు దశాబ్దకాలంగా అపరిశుభ్రంగా ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ మిగతా 2లో..

## వచ్చే అసెంబ్లీలో 50 మంది మహిళా ఎమ్మెల్యేలే.!

8లో

- కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్దపీట
- మహిళ ఆర్థిక అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు
- రాష్ట్ర రోడ్లు,భవనాలు, సినిమటోగ్రాఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం
- మహిళా దినోత్సవానికి తరలివచ్చిన మహిళలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు





## త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు

- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

హైదరాబాద్, మార్చి 08(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో అర్హులైన ప్రతిఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరి చేసేలా తెలంగాణ సర్కార్ అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో తొలి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లను మంజూరు చేయనుంది. ఇందుకోసం ఇప్పటికే దరఖాస్తులు స్వీకరించిన ప్రభుత్వం.. మిగతా 2లో..

## మహిళాసాధికారతకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

- మహిళలే కేంద్రంగా నాటి పథకాల అమలు
- మహిళల భాగస్వామ్యంతోనే తెలంగాణ ప్రగతి
- అదే స్ఫూర్తిని కొనసాగించాలె
- రాష్ట్ర మహిళలకు ప్రపంచ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్




హైదరాబాద్,మార్చి 08(వార్త వేదిక సూర్య): రాష్ట్ర మహిళలకు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్త్రీశక్తి ని కొనియాడారు. కుటుంబ వ్యవస్థను ముందుకు నడపడంలో మహిళల త్యాగం మహెూన్నతమైనదన్నారు. దేశ సంపదను సృష్టించడంలో పౌరులుగా వారి పాత్ర గొప్పదన్నారు. ఎన్నో కష్టాలను అధిగమిస్తూ పురుషుడితో సమానంగా నేటి సమాజంలో స్త్రీ పోశిస్తున్న పాత్ర అమోఘమని తెలిపారు. అవకాశాలిస్తే అబల సబలగా నిరూపించుకుంటుందన్నారు.

పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్ర మహిళాభ్యున్నతికోసం అమలు చేసిన పలు కార్యక్రమాలు వారి సాధికారతకు దోహదం చేయాశయని కేసీఆర్ గుర్తు చేశారు. మిగతా 2లో..

## జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

- మహిళా చట్టం అమలు చేయకపోవడంతో రాజకీయంగా నష్టపోయితున్న మహిళలు
- కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే
- మహిళలకు నెలకు 2500 ఇచ్చే వరకు కాంగ్రెస్‌ను వెంటాడుతాం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- తెలంగాణ భవన్‌లో మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,మార్చి 08(వార్త వేదిక సూర్య): జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. 2023లో పార్లమెంటు ఆమోదించినప్పటికీ మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని, దాంతో దేశవ్యాప్తంగా మహిళలు రాజకీయంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు అమల్లో లేనందువల్ల ఇటీవల ఎన్నికలు జరిగిన మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన



వంటి రాష్ట్రాల్లో చాలా మంది మహిళలు ఎమ్మెల్యేలుగా కాలేకపోయారని, త్వరగా జనగణన చేస్తే రాబోయే బిహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలవుతారని అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ భవన్ లో జరిగిన వేడుకలకు ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## త్వరలో ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్లు

(మొదటి పేజీ తరువాయి)

అర్హులను ఎంపిక చేసింది. తొలి విడతలో ఇప్పటికే 72,045 మంది లబ్ధిదారులకు అధికారులు ఇళ్లను మంజూరు చేశారు. ప్రస్తుతం అర్హుల లిస్టు ప్రకటించిన గ్రామాలను మినహాయించి మిగిలిన గ్రామాల్లో అర్హుల ఎంపికపై అధికారులు దృష్టి సారించారు. తొలి విడతలో ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్లు మంజూరి చేసేలా అధికారులు ప్రాధాన్యత ఇస్తున్నారు.

తాజాగా.. రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల మంజూరిపై కీలక విషయాన్ని వెల్లడించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుభవార్త అందించారు. మరోవారం రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమం చేపడతామని చెప్పారు. అర్హులైనవారిని ఎంపిక చేసి, పనులు మొదలు పెడతామని అన్నారు. జాబితాలో పేర్లు రానివారికి ఆందోళన అవసరం లేదని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ. మరో విడతలో లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేస్తామని చెప్పారు. రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పైనా మంత్రి శ్రీనివాస్ రెడ్డి కీలక విషయాన్ని చెప్పారు. మార్చి నెలాఖరులోగా రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ ప్రక్రియ చేపడతామని చెప్పారు. రాష్ట్రంలో ఇంది రమ్మ రాజ్యం తెచ్చుకొని సరిగ్గా 15నెలలు అవుతుంది.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

## మహిళాసాధికారతకు బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

(మొదటి పేజీ తరువాయి)

మహిళల ఆరోగ్యం, సంరక్షణ, సంక్షేమం తో పాటు పలు కీలక అభివృద్ధి పథకాలల్లో మహిళకే ప్రాధాన్యతనిచ్చామన్నారు. వారి కేంద్రంగానే పథకాలను అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. తెలంగాణ ప్రగతిలో మహిళలను నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం భాగస్వామ్యం చేసిందన్నారు.అదే స్ఫూర్తిని కొనసాగిస్తూ మహిళాసాధికారతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. వారిని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దడం ద్వారానే తెలంగాణ అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని కేసీఆర్ తెలిపారు.

## జనగణనతో ముడిపెట్టకుండా మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సంవర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేయా లని డిమాండ్ చేశారు. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ 2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని హెచ్చరించారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటనలను స్వాగతిస్తున్నామని, అయితే మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం ప్రజల ముందు పెట్టాలని డిమాండ్ చేశారు. మహిళా సంఘాల ద్వారా అద్దెకు తీసు కుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందా లేదా స్పష్టత ఇవ్వాలి, అంగన్ వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచక పోవడం సరికాదని, తక్షణమే వారికి జీతాలను పెంచాలని సూచించారు.బీఆర్ఎస్ పార్టీ హయాంలో కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని, మహిళల కోసం కేసీఆర్ అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ధ్వజమెత్తారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్త కాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని, అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందని అభిప్రాయ పడ్డారు. కాగా, సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయమని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉందని, అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. మహిళలకు కులమతాలు లేవని, మహిళలది ఒకే కులమని, మహిళలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలని తెలిపారు.

ఇండ్లల్లో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలని చెప్పారు. అమెరికా 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే భారత్ లో మాత్రం అది 17 శాతంగానే ఉందని, దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతామని వివరించారు. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా ? అన్నది ఆలోచించాలని, ముఖ్యంగా పని ప్రదేశంలో టాయిలెట్ వంటి సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు.

భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారని, అయినప్పటికీ అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి... వాటిని అధిగమించాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ కవిత అభిప్రాయపడ్డారు.

## ఎస్ఎల్బీసీ ప్రమాదం చాలా క్లిష్టమైంది

(మొదటి పేజీ తరువాయి)

సహాయక చర్యలు చేపట్టేందుకు ఇబ్బందులు వస్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అక్కడ సహాయక చర్యలు చేపడితే రెస్క్యూ ఆపరేషన్ చేసేవారికి కూడా ప్రమాదమేనని అన్నారు. ఎస్ఎల్బీసీ ప్రమాదస్థలం వద్ద సహాయక చర్యలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. చివరి 50 మీటర్లలో రోబోల సహాయంతో సహాయక చర్యలు చేపట్టాలని చూస్తున్నామని, కేరళ జాగిలాలతో అన్వేషిస్తే ఒకచోట ముగ్గురు ఉన్నట్లుగా గుర్తించామని అన్నారు. ఆచూకీ తెలియకుండా పోయిన వారి కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి తెలిపారు.

## తెలంగాణ ప్రయోజనాల కోసమే ఎంపీల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సీఎంగా నేను, రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పలు వేదికల్లో ప్రధాని మోడీ నుంచి కేంద్ర క్యాబినెట్ మంత్రులందరి దృష్టికి తీసుకు వెళ్ళాం. ప్రధానంగా రాష్ట్ర విభజన హామీలు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, వరంగల్ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు, వరంగల్ టెక్స్టైల్స్ పార్క్, నవోదయ స్కూల్స్ వంటి అనేక అంశాలకు సంబంధించి పలుమార్లు విన్నవించిన లాజికల్ కంక్లూజన్ రాలేదు.

రాష్ట్ర ప్రయోజనాల రీత్యా రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఈ సమావేశాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయించారు. రాష్ట్రం లబ్ది పొందడానికి మేము చేస్తున్న చిన్న ప్రయత్నం ఇది కాంగ్రెస్, మజ్లిస్, టిఆర్ఎస్, బిజెపి లోక్ సభ, రాజ్యసభ సభ్యులను స్వయంగా ఆహ్వానించాను కొన్ని కారణాలవల్ల రావడంలేదని కొద్దిమంది తెలిపారు. తక్కువ సమయం లో సమాచారం ఇచ్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ ద్వారా తెలియజేశారు. ఈ సమావేశం రాజకీయ ప్రయోజనాల కోసం ఏర్పాటు చేసింది కాదు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పడి దశాబ్ద కాలం అయినా కేంద్రం నుంచి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున బకాయిలు రావాల్సి ఉన్నది. రాష్ట్ర ఎంపీలంతా కలిస్తేనే వీటిని సాధించేందుకు అవకాశం ఉంటుందని ఈ సమావేశం ఏర్పాటు చేశాం.. పార్లమెంట్ సమావేశాలకు వెళ్లే లోపు పార్టీలకు అతీతంగా ఎంపీలందరికీ అపరిష్కృత అంశాలపై పూర్తి సమాచారం, రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక శాఖ ద్వారా అందజేస్తుంది. భవిష్యత్తులో పార్లమెంటు సమావేశాలకు ముందు, సభ్యులందరికీ మంచి సమయం ఇచ్చి ముందస్తుగా తెలియజేసి ఎంపీల సమావేశం ఏర్పాటు చేస్తాం. రానున్న పార్లమెంటు సమావేశాలు ప్రారంభానికి ఒక రోజు ముందు. లేదా సమావేశాల మధ్యలో ఢిల్లీలో అఖిలపక్ష పార్టీల ఎంపీల సమావేశం ఏర్పాటు చేసి పెండింగ్ సమస్యలకు సంబంధించిన పూర్తి సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తాం..

# రేవంత్.. అప్పుందని తెలియదా?

(మొదటి పేజీ తరువాయి)

శనివారం బీజేపీ నగర కార్యాలయంలో మీడియా సమావేశంలో జాతీయ రహదారులు, కనెక్టివిటీలకు సంబంధించిన సమాచారాన్ని మీడియాకు అందజేశారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న పనులు 95 శాతం పూర్తి అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ల్యాండ్ అక్విజేషన్ పోజిషన్ ద్వారా అందించాల్సిన భూమిని అందించకపోవడంతోనే నిర్మాణంలో జాప్యం జరుగుతుందని ఆరోపించారు. ఈ విషయంపై పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లామని, మరోమారు సీఎంకు లేఖ రాస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

తెలంగాణలో పది జాతీయ రహదారులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభానికి రానున్నారని చెప్పారు. అంతేగాక మరిన్ని రహదారులు, కనెక్టివిటీ దారులపై ఆయనకు వివరించానని, కేబినెట్ భేటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటానని హామీ ఇచ్చారని తెలిపారు.

ఎన్ హెచ్ 44, 167, 202, 565, 65, 365ఎ, 61 వేల కోట్ల రూపాయలతో తెలంగాణ చుట్టు ప్రాంతాలను ఇతర రాష్ట్రాలతో కనెక్టివిటీని మరింత మెరుగుపరిచే పనులు చేపట్టామని దాదాపు పనులు పూర్తి కావచ్చయన్నారు. ఆయా చోట్ల రాష్ట్ర ప్రభుత్వం భూములు అందించకపోవడంతో ఆలస్యం జరుగుతుందన్నారు. ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరులేన్ల విస్తరణ రూ. 300 కోట్లతో పూర్తయిందన్నారు.

నగరం నుంచి ఎయిర్ పోర్ట్ కు వెళ్లే ప్రజలకు సిగ్నల్స్ ఫ్రీ గా ప్రయాణించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. అంబర్ పేట్ ఫ్లై ఓవర్ కింద రోడ్డు నిర్మాణం కూడా చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం ల్యాండ్ అక్విజేషన్ ద్వారా భూమిని అప్పగిస్తే ఈ పనులు మొదలు పెడతామన్నారు.

మహబూబ్ నగర్ -జడ్చర్ల, మిర్యాలగుడ, నకిరేకల్-నాగార్జునసాగర్ హైదరాబాద్-పూణే, కోదాడ-ఖమ్మం, నిర్మల్ ఖానాపూర్, మంచిర్యాల-రేపల్లెవాడ, మహబూబ్ నగర్ - చించోలి, మహబూబ్ నగర్-కల్వకుర్తి లాంటి అనేక జాతీయ రహదారి పనులు పూర్తి కావచ్చాయని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తాము ఎలా నెరవేరుస్తామని, ఇంటింటికి స్వదస్తూరితో పోస్టులు పంపి మరీ ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి ఇప్పుడు ప్రజలను నిసిగ్గుగా మోసం చేసే విధానాలకు తెరదీస్తున్నారని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన హామీలు, ప్రాజెక్టులు వందకు వంద శాతం పూర్తి చేస్తుందని అందులో ఏవైనా అనుమానాలు ఉంటే అడగాలని అన్నారు. అంతేగాని సోనియా, రాహుల్, రేవంత్ ఇచ్చిన హామీలతో తమకు సంబంధం ఏమిటని నిలదీశారు. కోచ్ ఫ్యాక్టరీపై అసత్యాలు, అప్పులపై ఏడుపులు, హామీలపై దాటవేత ధోరణి, భాషపై అబద్ధాలు ఇదే ఈ పార్టీల, వ్యక్తుల అసలైన విధానమని కిషన్ రెడ్డి విమర్శించారు.

తెలంగాణకు ఉన్న అప్పులను చూసి తనకు తిండి కూడా ఒంటబట్టడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్న మాటలపై కిషన్ రెడ్డి కౌంటర్ అటాక్ చేశారు. తెలంగాణకు బీఆర్ఎస్ హయాంలోనే రూ. 7.50 లక్షల కోట్ల అప్పు ఉందని పలు సందర్భాలలో స్వయానా సీఎం రేవంత్ రెడ్డియే తెలిపారని, ఇప్పుడేమో తనకు అప్పు ఇంతగా ఉందని తెలియదని అనడం ఏంటని నిలదీశారు.

కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న అన్ని ప్రాజెక్టులు, ప్రకటించిన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రాజెక్టులు వారే నిర్వహించాలని కూడా తెలియదా? అని నిలదీశారు. శనివారం బీజేపీ నగర కార్యాలయంలో మీడియా సమావేశం కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ విధానాలపై విరుచుకుపడ్డారు.

### ఒక్క ఎంపీ సీటు తగ్గదు

తెలంగాణ ప్రయోజనాల గురించి చేతులెత్తేసిన సీఎం తమకు చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తెలంగాణ ప్రజలకు ప్రధాని మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చే బాధ్యత తమదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గానీ, దక్షిణ భారతదేశంలో గానీ ఒక్క సీటు కూడా తగ్గదని అన్నారు. తెలంగాణలో ఓట్లు తగ్గినా, జనాభా తగ్గినా పార్లమెంట్ సీట్లు తగ్గబోవని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయానా ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారని అన్నారు.

దక్షిణ భారతదేశంలో సీట్లు తగ్గే అంశంపై స్టాలిన్, రేవంత్ రెడ్డిలు మాట్లాడుతున్నవన్నీ బోగస్ మాటలేనని అన్నారు. జనాభా సేకరణ, రీ ఆర్గనైజేషన్ కమిటీ ఏర్పాటు, అనంతరం గైడ్ లైన్స్ విడుదలవుతాయన్నారు. తమిళనాడులో త్వరలో ఎన్నికలు రానుండడంతో చెప్పుకోవడానికి ఏమీ లేదనందున తమిళనాడును దోచుకున్న స్టాలిన్ కుటుంబం ఓట్ల కోసం అసత్య వాదనలను తెరపైకి తెస్తుందని మండిపడ్డారు. నాలుగున్నరేళ్లలో ఏం చేశారో చెప్పుకోవాల్సింది పోయి, హిందీ భాషకు రంగులు వేయాలని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తమిళభాషకు పెద్ద పీట వేసిన విషయాన్ని గుర్తు చేశారు. తమిళ కాశీ, గుజరాత్, తెలుగు తమిళ సంఘాన్ని ఏర్పాటు చేశారని, తమిళభాషపై అనేక రీసెర్చ్ లు జరుగుతున్నాయని అన్నారు. నూతన ఎడ్యుకేషన్ పాలసీలో మాతృభాషకు ప్రాధాన్యం ఇచ్చే చర్యలు చేపట్టిన తొలి ప్రభుత్వం, 76 ఏళ్ల తరువాత నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం మోదీ ప్రభుత్వమేనన్నారు. హిందీ నేర్చుకోవాలని ఏ ఒక్కరినీ బలవంత పెట్టలేదని అన్నారు.

### త్రిభాష సిద్ధాంతం కొత్తది కాదు

త్రిభాష సిద్ధాంతం కొత్తది కాదని, కాంగ్రెస్ ఉన్నప్పటి నుంచే కొనసాగుతుందని అన్నారు. ఇంత అధ్వాన్నంగా దివాళా కోరు రాజకీయాలు చేయడం దేశానికి, ప్రజలకు ఏ మాత్రం మేలు చేయదని విమర్శించారు. 'అడిగే వాడికి చెప్పేవాడు లోకువ' అన్నట్లుగా ఈ పార్టీలు, వ్యక్తుల విధానాలు ఉన్నాయని మండి పడ్డారు. తొలి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించే సమయంలో ఒక్కరోజు ముందు రాత్రికి సమాచారం అందజేస్తే ఎలా ఆ సమావేశానికి హాజరవుతామని ప్రశ్నించారు. ఎంపీలంతా వారి వారి నియోజకవర్గాల్లో అప్పటికే పలు కార్యక్రమాలకు పూర్తి సన్నద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఎంపీల సమావేశానికి హాజరు కాలేదన్నారు. అదే అంశాన్ని తాను ప్రకటన ద్వారా ప్రభుత్వానికి తెలియజేశానని అన్నారు.

### రెండు ఎన్నికల్లో సత్తా చాటారు

ఎన్నికలకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వారు పూర్తి చేయకుండా తమను పూర్తి చేయమంటే ఎలాగని నిలదీశారు. హామీలను నెరవేర్చడంపై ఇంతవరకూ అతీగతీ లేదన్నారు. ఇందులో న్యాయం ఎక్కడుందో? చెప్పాలని అన్నారు. తామిచ్చిన హామీలు పూర్తి చేయకుంటే అడగాలని అన్నారు. పసుపుబోర్డు హామీ ఇచ్చామని పూర్తి చేశామని అన్నారు. సోనియా, రాహుల్, తన సంతకాలతో ఇంటింటికి హామీల పత్రాలను పంపిణీ చేశారని ఇప్పుడు ఎందుకు అమలు చేయడం లేదని నిలదీశారు.

ఈ ప్రభుత్వం నిసిగ్గుగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. రెండు ఎన్నికల్లోనూ కాంగ్రెస్కు ప్రజల సత్తా ఏమిటో రుచి చూపించారని అన్నారు. కోచ్ ఫ్యాక్టరీకి కొంతభూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పగించాల్సి ఉందని, పనులు చకచకా జరుగుతున్నాయని అన్నారు. వచ్చే ఏడాది నుంచి ప్రొడక్షన్ ప్రారంభిస్తామన్నారు.

మంత్రులు వస్తానంటే 'వందేభారత్' రైలులో తీసుకువెళతానని, ఒపిక లేకుంటే తన సోషల్ ఖాతానైనా సందర్శిస్తే పనులు జరుగుతున్న తీరు దర్శనం ఇస్తుందని, చిత్రాలు కనిపిస్తాయని అన్నారు. ఇంకా దిగజారుడు మాటలు మాట్లాడితే ప్రజల ముందు మరింత దిగజారుతారని ఎద్దేవా చేశారు.

### ఎంఎంటీఎస్ పై చేతులెత్తేశారు

రిజినల్ రింగ్ రోడ్డుకు కూడా కేవలం రూ. 100 కోట్లు మాత్రమే డిపాజిట్ చేశారని, తమ ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని చేతులెత్తేశారని, అయినా పనులు ఆగవద్దని తాను కేంద్రాన్ని కోరానని చెప్పారు. తానింతవరకూ ఈ విషయం బయట పెట్టలేదన్నారు. ఇప్పుడు సందర్భం వచ్చింది కాబట్టి చెబుతున్నానని అన్నారు. ఎంఎంటిఎస్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ. 1200 కోట్లు కేటాయించలేక రెండేళ్లు ప్రాజెక్టు మూలన పడితే తాను కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్టు ప్రారంభించేలా చొరవ తీసుకున్నానని చెప్పారు.

ఈ రోజు వరకు కూడా ఆ నిధులు అందలేదని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల దృష్ట్యా తాము ఏ మాత్రం వెనక్కు జరగబోమన్నది ఈ విషయాలతో ఋజువవుతుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.

# మహిళలు... శక్తి స్వరూపాలు!

(మొదటి పేజీ తరువాయి)

వారిని విస్మరించే పార్టీ బీజేపీ కానేకాదు. స్త్రీలను లక్ష్మీ, సరస్వతి, దుర్గామాతగా పూజించే పార్టీ బీజేపీ. ఆదివాసీ మహిళ ద్రౌపది ముర్మును ఈ దేశ ప్రథమ పౌరురాలిగా చేసిన పార్టీ బీజేపీ. ఏ మహిళల చేతిలో డబ్బు ఉందో ఆ కుటుంబం, ఆ దేశం సురక్షితంగా, ప్రగతి పథంలో నడుస్తుందని నమ్మి ఆచరిస్తున్న వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోదీ. మహిళకు ఆర్థిక మంత్రి పగ్గాలు అప్పగించడంతోపాటు కేంద్ర కేబినెట్ లో, ప్రభుత్వ పదవుల్లో సముచిత భాగస్వామ్యం కల్పించారు.

దేశవ్యాప్తంగా నాలుగు కోట్ల ఇండ్లను కట్టించి మహిళల పేరుతోనే రిజిస్ట్రేషన్ చేసి ఇంటి తాళాలు అప్పగించడంతోపాటు మరో మూడు కోట్ల ఇండ్లను నిర్మించి మహిళలకు అందజేసేందుకు సిద్ధమైన నాయకుడు మోదీ. మహిళల పేరుతో ఎనిమిది కోట్ల కుటుంబాలకు నల్లా కనక్షన్లు, 25 కోట్ల మంది స్త్రీలకు జన్ ధన్ బ్యాంక్ అకౌంట్లు, దాదాపు 25 కోట్ల మంది మహిళలకు 10 లక్షల కోట్ల రూపాయలను ప్రధాన మంత్రి ముద్రా యోజన కింద ఎలాంటి పూచికత్తు లేకుండా రుణాలిచ్చి నా అక్కాచెల్లెళ్లు ఎవరిపైనా ఆధారపడకుండా తమ కాళ్లపై తాము నిలబడేలా చేస్తూ "మహిళా శక్తి"కి అసలైన నిర్వచనం చెబుతూ మహిళా సాధికారత అంటే ఏమిటో చేతల్లో చూపుతున్న మహనీయుడు. దేశంలోని 11 కోట్ల మంది ఉజ్వల కనెక్షన్లు అందించి కట్టెల పొయ్యి బాధ లేకుండా చేసి మహిళల కంట కన్నీరు తుడిచిన మోదీ. బేటీ బచావో -బేటి బచావో, ప్రధాన మంత్రి మాతృ వందన యోజన వంటి పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తున్నారు.

'మహిళా శక్తి' అంటే మహిళా దినోత్సవం నాడే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పత్రికల్లో, టీవీల్లో పెద్ద ప్రకటనలిస్తూ ప్రచారం చేసుకోవడం కాదు. ఆచరణలో చూపాలి. ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలి. గత అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలకు ప్రతినెలా రూ. 2,500లు ఇస్తామన్నారు.

15 నెలలైనా నయాపైసా ఇయ్యలేదు. ప్రతి మహిళకు తులం బంగారం, స్కూటీ ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదు. బడ్జెట్ లో మహిళా సంక్షేమానికి తగిన నిధులు ఖర్చు చేయడం లేదు. మద్యం ఏరులై పారి మహిళల జీవితాలు ఛిద్రమవుతున్నా పట్టించుకోవడం లేదు.

అధికారంలోకి వస్తే బెల్టు షాపులు లేకుండా చేస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలేశారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా చేయకుండా మహిళా దినోత్సవం నాడు మాత్రమే 'మహిళలను శక్తి'గా మారుస్తామంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు, పెద్ద పెద్ద ప్రకటనలు, హోర్డింగ్స్, ఫెక్సీలు, సభలు,సమావేశాలు పెడితే నమ్మేదెవరు? రాణిరుద్రమదేవి వారసత్వం పుణికి పుచ్చుకున్న నా తెలంగాణ మహిళలు చైతన్యవంతులు. మాటలతో మభ్యపెట్టే పాలకులకు, పార్టీలకు సమయం రాగానే కర్రు కాల్చివాత పెట్టడం తథ్యమని బండి సంజయ్ హెచ్చరించారు.

# మహిళా సంఘాలకు రైస్ మిల్లులు... గోదాములు

మొదటి పేజీ తరువాయి..

లేదని, లెక్కలు చెప్పడం లేదని సీఎం విమర్శించారు.

ఈ నేపథ్యంలో ప్రతి మండలంలో రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణం మహిళా సంఘాలు చేపట్టేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, ప్రభుత్వమే స్థలం ఇవ్వడంతో పాటు రైస్ మిల్లులు, గోదాముల నిర్మాణాలకు అవసరమైన రుణాలు ఇప్పిస్తుందని సీఎం తెలిపారు. మహిళా సంఘాలు తమపై కాళ్ల నిలబడినప్పుడే తెలంగాణ రాష్ట్రం 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని సీఎం అన్నారు.

రాష్ట్రంలోని రెసిడెన్షియల్ పాఠశాల కాలేజీల్లో విద్యార్థులకు పౌష్టికాహారం మహిళా సంఘాల నుంచి సరఫరా చేయాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి ఒక విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సెర్ప్ సీఈవోను ముఖ్యమంత్రి ఆదేశించారు.

### తొలగిన చంద్ర గ్రహణం.. సంఘాలకు వెలుగు..

తెలంగాణలో మహిళా సంఘాలకు, ఆడ బిడ్డలకు చంద్ర గ్రహణం తొలగిందని, స్వయం సహాయక సంఘాల మహిళలు మండల కేంద్రాలకు వెళ్లే అవకాశం లేకుండా నాడు చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ఆడ బిడ్డలు నిర్ణయం తీసుకొని ఇందిరమ్మ రాజ్యం రావాలని ఆశీర్వదించడంతో 15 నెలల క్రితం ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని సీఎం అన్నారు.

ఇప్పుడు ఆడబిడ్డలు తలెత్తుకొని వెలుగు, స్వేచ్ఛను చూస్తున్నారన్నారు. పదేళ్ల నాటి పాలనను ఏడాది తమ పాలనను మహిళలు స్వయంగా చూస్తున్నారని సీఎం తెలిపారు. మంత్రులు, అధికారులను సమన్వయం చేసి సంఘాలను బలోపేతం చేయాలని తాము నిర్ణయించామని, సంఘాలు బలోపేతమైనప్పుడే తెలంగాణ 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా నిలుస్తుందని ముఖ్యమంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

### సోలార్ విద్యుత్ ఒప్పందాలు.. ఆర్టీసీ బస్సులు

ఐకేపీ సెంటర్లు నిర్వహించే మహిళలకు గతంలో డబ్బులు ఎప్పుడు ఇస్తారో తెలియదని, తాము వెంటనే చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల నిర్వహణను సంఘాలకే అప్పగించామని, గతంలో జత బట్టలు కుడితే రూ.25 ఇస్తే తాము దానిని రూ.75కు పెంచామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి సమావేశాలకు భవనాలు ఉండాలని నిర్ణయించి ప్రతి జిల్లా కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి సంఘం భవనానికి అనుమతించి ప్రతి భవనానికి రూ.25 కోట్లు కేటాయించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు.

అదానీ, అంబానీలు మాత్రమే నిర్వహించే సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాల చెంతకు చేర్చామని సీఎం అన్నారు. మహిళా సంఘాలు 1000 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు నిర్వహించి విద్యుత్ శాఖకు అమ్మేలా చేశామన్నారు. సోలార్ విద్యుత్ ఒప్పందాలు చేసుకున్నామంటే అందుకు తమకు ఆడ బిడ్డలపై తమకు ఉన్న నమ్మకమే కారణమన్నారు.

కేసీఆర్ బంధువులు, పెట్టుబడిదారులకే పరిమితమైన ఆర్టీసీ బస్సుల లీజులను మా బంధువులుగా భావించే సంఘాల్లోని మహిళలకు తాము అప్పగించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

మహిళా సంఘాలు ఆర్టీసీకి 1000 బస్సులు లీజుకు ఇస్తున్నాయని, ఇవ్వాళే 150 ఎలక్ట్రిక్ బస్సులు ఆర్టీసీకి సంఘాలు అందజేశాయని సీఎం వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్తో మహిళా సంఘాలు పోటీపడేలా హైటెక్ సిటీ పక్కన ఇన్ఫోసిస్, విప్రో వంటి ప్రముఖ సంస్థల పక్కన మహిళా సంఘాలకు 150 షాపులు కేటాయించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అక్కడ సంఘాలు తమ ఉత్పత్తులను విక్రయిస్తూ కార్పొరేట్ సంస్థలతో పోటీపడాలని, తాము అన్ని విధాలా అండగా ఉంటామని ముఖ్యమంత్రి అభయమిచ్చారు.

రానున్న రోజుల్లో మహిళా సంఘాలు ఉత్పత్తులకు పన్నుల మినహాయింపుతో పాటు ముడి సరకు కొనుగోలుకు అవసరమైన రుణాలు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కేసీఆర్ తొలి అయిదేళ్లు తన మంత్రివర్గంలో మహిళలను తీసుకోలేదని, ఈ రోజు మంత్రులుగా ఉన్న కొండా సురేఖ, సీతక్క మహిళల తరఫున నిలబడి కొట్లాడుతున్నారని, మహిళాల పక్షాన మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.

### రేవంతన్నగా బాధ్యత తీసుకుంటున్న....

మహిళలు పరిపాలనలో భాగస్వాములు కావాలని రాజీవ్ గాంధీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు తీసుకువచ్చారని, మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఎదగాలని సోనియా గాంధీ మహిళా రిజర్వేషన్లకు ఆమోదం తెలిపారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. సంఘాల్లోని మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటే వారికి సీట్లు ఇచ్చి గెలిపించుకునే బాధ్యత తాను తీసుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

ఆడబిడ్డల సంక్షేమమే ఎజెండాగా మొదటి సంవత్సరంలోనే రూ.21 వేల కోట్ల జీరో వడ్డీ రుణాలు ఇచ్చి మహిళలు తలెత్తుకునేలా చేశామని సీఎం తెలిపారు. ప్రస్తుతం మహిళా సంఘాల్లో 65 లక్షల మంది సభ్యులుగా ఉన్నారని, వారి సంఖ్యను కోటికి పెంచేందుకు వీలుగా సంఘాల్లో చేరే మహిళల వయస్సును 18 నుంచి 15 ఏళ్లకు తగ్గించడంతో పాటు 60 ఏళ్లకుపైన ఉన్నవారిని తీసుకుంటామని సీఎం వెల్లడించారు.

కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని సీఎం స్పష్టం చేశారు. మొదటి తరం ఇందిరమ్మను అమ్మ అని పిలిచారని, రెండో తరం ఎన్టీఆర్ను అన్నను చేశారని.. ఇప్పుడు రేవంతన్నగా మీరంతా తనను పిలుస్తున్నారని సీఎం అన్నారు. తనను కుటుంబ సభ్యునిగా భావిస్తున్నారని, అన్న అంటే ఆ కుటుంబాల బాధ్యతను తీసుకోవడమేనని సీఎం భావోద్వేగంతో అన్నారు.

ఇది పేగు బంధానికి అతీతమైందని, ఆడ బిడ్డల ఆశీర్వాదంతోనే తాను ఈ రోజు మీ ముందు నిలబడగలిగానని, ఈరోజు తానుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నిలబడి మాట్లాడుతున్నానంటే అందుకు ఆడబిడ్డల ఆశీర్వాదమే కారణమని సీఎం అన్నారు. ఇందిరమ్మ శక్తి... ఎన్టీఆర్ యుక్తిని స్ఫూర్తిగా తీసుకొని కోటి మందిని అభివృద్ధిని పథంలోకి తీసుకెళతానని సీఎం తెలిపారు.

### పైశాచిక ఆనందం ఎందుకు?

ఎస్సెల్బీసీ టన్నెల్ కూలినా, రోడ్డుపై ప్రమాదం జరిగి మనుషులు చనిపోయినా.. ఎండలతో పంటలు ఎండినా బీఆర్ఎస్ నాయకులు పైశాచిక ఆనందం పొందుతున్నారని. సంబురాలు చేసుకుంటున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉన్న వారికి పది నెలల పాలనపై ఏడుపు ఎందుకని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. పదేళ్లు పాలనలో ఉన్న వారు తమ అనుభవాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి ఉపయోగించాలని, సూచనలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

పైశాచిక ఆనందం ఉన్నోళ్లు బాగుపడిన చరిత్ర ఎక్కడా లేదని, ఏడుపులు ఆపి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కుల గణనలో పాల్గొనాలని సూచించారు. కోటి మంది ఆడ బిడ్డలను కోటీశ్వరులను చేసే దాకా తమ ప్రభుత్వం విశ్రమించదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సభ అనంతరం రూ.22, 793 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును, బీమా, ప్రమాద బీమా పథకాలకు సంబంధించిన రూ.44.80 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సంఘాలకు అందజేశారు.

పాటల రచయిత చరణ్ కౌశిక్, గాయని మధుప్రియ తదితరులను ముఖ్యమంత్రి సత్కరించారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న సోలార్ ప్లాంట్స్ కు వర్చువల్ గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఇందిరా మహిళాశక్తి మిషన్-2025 పాలసీని ఆవిష్కరించారు. ఇందిరా మహిళా శక్తి సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివిధ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఉత్పత్తి చేస్తున్న వస్తువులు, వాటి మార్కెటింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు.

తెలంగాణ ఉద్యమకారిణి, మహిళా జర్నలిస్ట్ జలజ, తెలంగాణ సాంస్కృతిక సారథి వెన్నెల రచించిన పాటలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

సభలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

వార్తా వేదిక సూర్య దినపత్రికలో పదవి విరమణ, పుట్టినరోజు, ప్రకటనల కోసం
బహిరంగ ప్రకటనలు వ్యాపార ప్రకటనలు ఉద్యోగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు
కోసం ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు. 99853 89183, 95420 92183






## పెద్ద శంకరంపేట పోలీస్ స్టేషన్లో ఘనంగా మహిళా దినోత్సవం

పెద్ద శంకరంపేట్ (వార్తా వేదిక సూర్య) మార్చ్ 8:
పెద్ద శంకరంపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లోని మహిళా కానిస్టేబుల్ లకు ఎస్ఐ శంకర్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సునీత జ్యోతి అంజలి కానిస్టేబుల్ వీరేశం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పట్టబద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్సీ అంజిరెడ్డి

పెద్ద శంకరంపేట (వార్త వేదిక సూర్య) మార్చి 8
రాష్ట్రంలో నిరుద్యోగ పట్టభద్రుల సమస్య పరిష్కారానికి ప్రతిపక్షంగా తమ గొంతును వినిపిస్తామని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అంజిరెడ్డి అన్నారు.. శనివారం ఆయన స్వగృహంలో పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షుడు కోణం విట్టల్ ఎమ్మెల్సీ అంజిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు చూపు బిజెపిపై ఉందని దీనికి తన గెలుపు నిదర్శనమని అన్నారు.. తన గెలుపు కోసం కృషి చేసిన కోణం విటల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల కార్యదర్శి బండల శ్రావణ్.. బుగూడల కృష్ణ.. ప్రభారీలు పాల్గొన్నారు..



## సోమాజిగూడ డివిజన్లోని ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు


సికింద్రాబాద్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):
సోమాజిగూడ డివిజన్ బిఎస్ మక్త, ఎల్లారెడ్డిగూడ ప్రాంతాల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ వనం సంగీత పాల్గొన్నారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు




నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ... మహియాలందరూ అన్ని రంగాల్లో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళుతుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం మహిళా సాధికారిత కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం శ్రీనివాస్ యాదవ్, సరిత, పద్మ, విజయ్ యాదవ్, హరికృష్ణ, బాషా, ఎన్.గణేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు యువకులు పాల్గొన్నారు

## రేవంత్ రెడ్డి పాలనలో సాగు నీరు కిరాయికి తెచ్చుకునే దుస్థితి : రైతులు

తొర్రూర్,మార్చి 8 (వార్తా వేదిక సూర్య):
మహబూబాబాద్ జిల్లా, తోర్రూర్ మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన పబ్బోజు బుచ్చయ్య అనే రైతు, తన పొలం ఎండిపోతుండని నీళ్ల కిరాయి తీసుకొని తనకున్న రెండు ఎకరాలకు నీళ్ళు పారిస్తున్నాడు. సుమారు రూ.10 వేలు ఖర్చు చేసి పైపు



తీసుకొచ్చి 2 కిలోమీటర్ల మేర పైపు వేసి, బోరు కిరాయి రూ.8 వేలు ఇచ్చి నీళ్ళు కిరాయికి తీసుకుంటున్నానని అవేదన వ్యక్తం చేసిన రైతు కాలువ నీల్లు మాకు రావట్లేదు, కాలువ నీళ్లు వస్తే నా పంట చేతికి వస్తుంది అనుకున్నాను, కానీ ఇప్పుడు కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని వాపోయిన రైతు కాంగ్రెస్ పాలన వల్ల మేము ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

**- మల్‌రెడ్డి రాంరెడ్డి**

ఎల్ బి నగర్,మార్చి 8 (వార్త వేదిక సూర్య):
రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ , మంత్రి సీతక్క , వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , తెలంగాణ స్పెషల్ సెక్రటరీ హరిచందన దాసరి, ఐఏఎస్ లను శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం, శాలువలతో ఘనంగా సన్మానించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ






**మహిళా సాధికారతే సమాజ ప్రగతి!**

మహిళలు సమాజ అభివృద్ధికి మూలస్తంభాలు. అన్ని రంగాల్లో పురోగమిస్తూ, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించగల సామర్థ్యం వారికి ఉంది. ఒక మహిళ ఆర్థికంగా, సామాజికంగా, విద్యా పరంగా స్వయం సమృద్ధిగా ఎదిగినప్పుడే దేశ అభివృద్ధి పరిపూర్ణమవుతుంది.

అని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళా సాధికారతను అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో పని చేస్తోంది. అన్ని రంగాల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, వారి సంక్షేమం కోసం అనేక ప్రగతిశీల కార్యక్రమాలను అమలు చేస్తోంది. అని వారన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు మహిళలు యువత తదితరులు పాల్గొన్నారు.



## మొయినాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో పురాతన మైసమ్మ దేవాలయంలో విగ్రహాలు మాయం

మొయినాబాద్ మార్చ్ 08 (వార్తా వేదిక సూర్య):
రాష్ట్రంలో దేవాలయాల పై వరుస దాడుల నేపథ్యంలో మొయినబాద్‌లో విగ్రహాల మాయంపై హిందూ సంఘాల ఆగ్రహం, మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నటువంటి పురాతన మైసమ్మ దేవాలయంలో విగ్రహం లేకపోవడంతో చుట్టూ ఉన్నటువంటి బండలు తొలగించడంతో అక్కడికి బిజెపి నాయకులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు చేరుకొని అక్కడ జరిగిన సంఘటనను గమనించి ఆసుపత్రి అధికారులను వివరణ కోరగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగింది.

దీంతో ఆగ్రహించిన హిందూ సంఘాలు ఆందోళన చేస్తామని హెచ్చరించారు సంఘటన జరిగిన ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించాలి, ఈ విధమైన ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ ఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది, పోలీసులు దర్యాప్తు చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్, బిజెవైఎం రాష్ట్ర ట్రేనింగ్ సెల్ కన్వీనర్ చిలుకూరి సుదీంద్ర, బజరంగ్ దళ్ జిల్లా గోరక్షా ప్రముఖ్ కాసుల సురేష్ గౌడ్, బాబు నాయక్, విక్రమ్ రెడ్డి,అభిలాష్ గౌడ్, ఎల్లేష్, హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## మహిళల అపూర్వ విజయాలు నారీశక్తికి నిదర్శనం

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

నకిరేకల్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):
నకిరేకల్‌లో నిర్వహించిన వేడుకలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నకిరేకల్ పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో, శకుంతల పంక్షన్ హాలో



ఏర్పాటు చేసిన వేడుకకు గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా హాజరై కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ..
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....

మహిళలు అన్నిరంగాల్లో పురోగమించినప్పుడే దేశాభివృద్ధి సంపూర్ణం అవుతుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళందరికి శుభాకాంక్షలు తెలిపారు.

విభిన్న రంగా ల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వ విజయాలు నారీశక్తిని చాటుతున్నారని కొనియాడారు. మహిళాశక్తిని చాటే దిశగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. మహిళా సాధికారతను సంపూర్ణంగా సాధించేందుకు, వారి గౌరవాన్ని పెంచుతూ, స్త్రీ జనోద్ధరణే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్టు స్పష్టం చేశారు.

మహిళల అభ్యున్నతి, సాధికారతే లక్ష్యంగా వారి సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ప్రవేశపెట్టిన పథకా



లతో తెలంగాణ మహిళా సంక్షేమ రాష్ట్రంగా వెలుగొందుతున్నదని అన్నారు.. జననం, ఆరోగ్యం, రక్షణ, సంక్షేమం, విద్య, వివా హం గొప్ప పథకాలను . మహిళల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థ కార్యాచరణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో బిసి ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీ పూజర్ల శంభయ్య గారు, మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత - శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల- మాధవ్ రెడ్డి,స్థానిక కౌన్సిలర్లు, మహిళా సంఘం నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు పాదపూజ మహోత్సవం

నలగొండ,మార్చి 8 (వార్తా వేదిక సూర్య):
విద్యార్థులచే వారి తల్లిదండ్రులకు పాదపూజ మహోత్సవమును శనివారం నలగొండ పట్టణంలోని



చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ,విద్యార్థుల చేపట్టిన వారి తల్లిదండ్రులకు పాదపూజ మహోత్సవంలో 350 మంది పేరెంట్స్ పాల్గొన్నారు.160 మంది విద్యార్థిని విద్యార్థులు శాస్త్రోక్తంగా వేద పండితుల ఆధ్వర్యంలో,నందిగామ వాస్తవ్యులు బ్రహ్మశ్రీ కుమార్ పండిట్ వారి శిష్య బృందం విద్యార్థుల చేత పాదపూజను నిర్వహించారు.ఒక స్తంభాలయంలో తల్లిదండ్రుల పాదాల నుంచి పసుపు,కుంకుమ ఇచ్చి నీటితోటి విద్యార్థులంతా తమ తల్లిదండ్రులకు కాళ్లు గడగడం పూజ చేయడం వాళ్లను లక్ష్మీనారాయణలు గా భావించి వారి పాదాలకు శిరస్సు ఉంచి నమస్కరించి వారికి మిఠాయిలు తినిపించారు. తల్లిదండ్రులను మనసారా కౌగిలించుకొని పూజ చేయడం గత 8 సంవత్సరాల నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ఈ కాలంలో తల్లిదండ్రులకు, పిల్లల మధ్య గ్యాప్ ఏర్పడిందని పిల్లలకు తల్లిదండ్రులపై గౌరవభావాలు తగ్గడం జరుగుతుందని,భవిష్యత్తు జనరేషన్ లో తల్లిదండ్రులను చూసుకోవడం తగ్గిపోయిందని,ఈ గ్యాప్ ను తగ్గించడానికి తల్లిదండ్రుల పైన పిల్లలకు గౌరవభావాలు ఉండటానికి ప్రేమ అప్యాయతలు చూపడానికి,ఈ లాంటి మంచి కార్యక్రమంను,ఈ పాద పూజా కార్యక్రమాన్ని ఎంవిఆర్ విద్యాసంస్థలు ఏర్పాటు చేశాయి.విద్యార్థులకు కూడా జీవితంలో ఈ కార్యక్రమాన్ని మరిచిపోకుండా, ఎలాంటి తప్పు చేయబోయిన వాళ్ళ అమ్మానాన్న గుర్తుంచుకొని, ఇలాంటి కార్యక్రమాన్ని వారు జ్ఞాపకం ఉంచుకుంటారని భావిస్తున్నామని బ్రహ్మశ్రీ కుమార్ పండిట్ చెప్పారు.చదువుతోపాటు సంస్కారం కూడా నేర్చుకోవాలని, వ్యక్తి ఎలాంటి వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని,దైవభక్తి, తల్లిదండ్రుల పైన ప్రేమ, గురువుల మాట మర్చిపోకుండా వాళ్ల జీవితాలను వాళ్లే తీర్చిదిద్దుకునే విధంగా విద్య బోధన ను ఎం.వి.ఆర్ విద్యాసంస్థలు అందిస్తున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ మాతృనాయక్,అడిషనల్ పబ్లిక్ ప్రాచిక్యూటర్ కే.వెంకటరమణారావులు హాజరై విద్యార్థినీ విద్యార్థులకు పలు సూచనలు చేశారు.



## ఐఎన్‌టియుసి నియోజకవర్గం అధ్యక్షుడిగా నడికుడి శివ

**నియమక పత్రాన్ని అందించిన కాంగ్రెస్ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**

మహేశ్వరం (వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టీ యు సి కార్మిక శాఖ అధ్యక్షులుగా నియమితులైన నడికుడ శివ,మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, చేతుల మీదుగా నియమక పత్రం తీసుకోవడం జరిగినది, ఈ యొక్క కార్యక్రమంలో మహేశ్వరం నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి, నందిగామ నర్సింహ్మ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కన్వీనర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,బొక్క జంగారెడ్డి,మహేశ్వరం మండలం మాజీ ఎస్టీసీఎల్ అధ్యక్షులు రాజు నాయక్, శశికాంత్ నాగిరెడ్డిపల్లి గ్రామ ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు రెడ్డి,నాగిరెడ్డిపల్లి గ్రామ ఉపాధ్యక్షులు,కొండూరి గణేష్,నారెడ్డిపల్లి గ్రామ యూత్ అధ్యక్షులు, నడికుడ కార్తీక్,అమీర్‌పేట్ సోషల్ మీడియా అధ్యాక్షులు ఎర్ర నవీన్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

## అక్షర హైస్కూల్‌లో మహిళా ఉపాధ్యాయినిలకు ఆటల పోటీలు

ధంతలపల్లి, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):
మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల కేంద్రంలో స్థానిక అక్షర హైస్కూల్ లో అంతర్ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింధి, ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ సింగారపు యాకయ్య మట్లాడుతు శ్రుష్టిలో మహిళ పాత్ర ఎంతో ఉన్నతమైనదని,మహిళలు అన్నీ రంగాల్లో విజయం సాధించాలని మహిళా లేనిది మానవ జన్మ ముందు సాగధని



మహిళా యొక్క గొప్పతనము గురించి చెప్పడము జరిగినది. అటలపోటిలో విజయం సాధించిన మహిళా ఉపాధ్యాయినిలకు భహుమతులు అందిచడం జరిగింది. ఈ కార్యక్రమము లో వైస్ ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్, దేవేందర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో కోవర్టులు లేరు...

**ఆకాశరామన్న లేఖను ఖండించిన కాంగ్రెస్ నాయకులు..**


పాలకుర్తి, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఏమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, బ్లాక్ కాంగ్రెస్ రాపాక సత్యనారాయణ అధ్యక్షతన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. నియోజకవర్గం కాంగ్రెస్




పార్టీ ఇంచార్జి ఝన్సీ రెడ్డి పై, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కు, పిర్యాదు చేసినట్లు వస్తున్నా ఆకాశ రామన్న లేకను వారు తీవ్రంగా ఖండించారు. అసత్య ప్రచారాలతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి దోచుకొని దాచుకోవడానికి రాలేదన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఆకాశ ఆకాశరామన్న ఉత్తరాన్ని సృష్టించి,,కాంగ్రెస్ పార్టీలో అయోమయాన్ని తెరాలేపడాన్ని, ఖండించారు. రాజకీయాలు హుందాగా చేయలే తప్ప వ్యక్తిగతంగా చేయడానికి వారు తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, సురేష్ నాయక్, సీనియర్ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, జాటోత్ నెహ్రూ నాయక్, బిల్లా సుధీర్ రెడ్డి, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్ నాయక్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి, మహిళా విభాగం నాయకురాలు, తదితరులు, పాల్గొన్నారు.

## త్రిపురారం మండలం కామారెడ్డి గూడెంలో మహిళా దినోత్సవం

నల్లగొండ టౌన్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):
త్రిపురారం మండలం కామారెడ్డి గూడెం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ సాయుధ పోరాట యోధుడు క్రి "శే జోనలగడ్డ చల్మారెడ్డి భార్య శశిరేఖమ్మ కు సన్మానించారు. ఈ సందర్బంగా డి వై ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ.. అనేక మంది మహిళాల త్యాగం తో ఈ రోజు మహిళా దినోత్సవం ఏర్పడింది. 1978 మార్చి 08న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రారంభం అయినది. అంతకు ముందు వేరు వేరు రోజులలో వేరు వేరు దేశ లలో జరిగేంది. మొదట



సమాన పనికి సమాన వేతనం కోసం, మహిళా రక్షణ కోసం అనేక మంది మహిళాలు ప్రాణ త్యాగం చేశారు.తెలంగాణ సాయుధ రైతంగా పోరాటం లో చల్మారెడ్డి పాత్ర కీలకం అయినది వారి పోరాటానికి పూర్తి సహకారం ఇచ్చి శశిరేఖమ్మ ఇంటి బాధ్యతలు చూసేవారు అన్నారు. అలాంటి వారిని మహిళా దినోత్సవం రోజు సన్మానించడం అంటే పోరాటం చేసిన మహిళాలను గుర్తు చేసుకోవడమే అన్నారు.ఈ కార్యక్రమం లో కె వి పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ద్రైద శ్రీను, డి వై ఎఫ్ ఐ జిల్లా నాయకులు మల్లికంటి చంద్ర శేఖర్, వెంకటమ్మ, చంద్రమ్మ, మణి, భవాని, ఇద్దయ్య, బిచ్చం అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# తుర్కపల్లి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్

**తుర్కపల్లి, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోగల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం ఇంటర్ స్కూల్ స్పోర్ట్స్ మీట్ బహుమతుల ప్రధానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సాయి దామ ఆశ్రమ శ్రీ రామానంద స్వామీజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ములకలపల్లి విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, రాజపేట మండలంలోని మాంటిసోరి స్కూల్, విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, చీకటిమామిడి గ్రామంలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్, కీసర గ్రామంలోని అరుంధతి విద్యాలయ హై స్కూల్ తో కలిపి 5 పాఠశాలల్లో వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులను విద్యార్థులకు అందజేశారు.

ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. విద్యార్థులకు షీల్డ్ తో పాటు మెడల్స్, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య మాట్లాడుతూ విద్యార్థులకు చదువులతో పాటు క్రీడలు కూడా అవసరమని అన్నారు. రాబోవు కాలంలో విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఇమ్మడి మల్లప్ప ,సింగం వెంకటేశం, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, అప్పల గోపాల శర్మ, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్స్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, సిద్దులు, బిబిన్, నాగేష్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కరపత్రాల విడుదల

**మోత్కూరు మార్చి 08(వార్త వేదిక సూర్య):** ఈ నెల 13 నుంచి 21 వరకు మోత్కూరు జరిగే శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్ పిలుపునిచ్చారు.

శనివారం నాడు మండల కేంద్రంలో ఆలయ కమిటి ఆవరణంలో ఇందుకు సంబంధించి కరపత్రాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు.

ఈ సందర్భంగా రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ 13 రాత్రి తెల్లవారుజామున శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం, 14 న , కమదహనం , హెూలీ, 15 గరుడ సేవ,,16 న హరికథ, 17 రథోత్సవం ,18 హెూలీ 19 రాత్రి తెల్లవారుజామున అగ్నిగుండాలు,20 న భజనలు 21 దోపోత్సవం కార్యక్రమాలు జరుగు తున్నా యని తెలిపారు. కళ్యాణం చేయించుకునేవారు అర్చకులు పారునంది లక్ష్మణ మూర్తి, 9885578572 మోత్కూరు రామలింగం శర్మ 9966368706లకు 516రూ..చెల్లించి సంప్రదించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు బుర్ర యాదయ్య, ప్రధాన కార్యదర్శి ఉయ్యాల అంజయ్య, సహాయ కార్యదర్శి గొడిశాల శీను, కోశాధికారి యాదగిరి, కార్య నిర్వాహక కార్యదర్శులు బుర్ర కృష్ణ, బైరు యాకయ్య, కమిటి సభ్యులు బయ్యని రాజు మందుల సురేష్ వెంకట్ రెడ్డి ,పట్టూరి శివ మర్రిఆనందం, పట్టురి అంజయ్య దంతూరి కృష్ణ బొల్లెపల్లి సీతయ్య, ,బుర్ర సంతు, బండారు ప్రసాద్, బుర్ర నర్సయ్య బద్దిశెట్టి సంతోష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రం ఆస్పత్రిలో పనిచేస్తున్న సానిటేషన్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

## గడ్డం వెంకటేష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

**యాదాద్రి భువనగిరి, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం ఆస్పత్రిలో పనిచేస్తున్న సానిటేషన్, వివిధ రంగాల కార్మికులకు కనీస వేతనాలు అమలు చేసి ఇవ్వాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.

శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సానిటేషన్ కార్మికులకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సన్మానం చేసి అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి జిల్లా కేంద్రం ఆస్పత్రిలో సానిటేషన్, వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు లేక చాలీచాలని వేతనాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ నుండి రావలసిన మౌలిక సదుపాయాలు అందడం లేదని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచే కార్మికులకే భద్రత లేకపోతే ఆరోగ్యం కోసం వచ్చే రోగులకు ఏ రకమైన భద్రత కల్పిస్తారని వారు ప్రశ్నించారు, అనేకమంది కార్మికులు కూటికోసం ఇచ్చే వేతనంతో పనిచేస్తున్నారు తప్ప కనీస వేతనాలు అమలు చేయాలని అనేకసార్లు సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న లాభం లేదని వారు అన్నారు. వెంటనే జిల్లా అధికారులు దీనిపై స్పందించి ఆసుపత్రిలో పనిచేస్తున్న సానిటేషన్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. వీరితోపాటు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, నాయకులు హరీష్, నెహాల్, ఫయాజ్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.



# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం



**మోత్కూరు 08 (వార్త వేదిక సూర్య):** మహిళా సాధికారత ఆర్థిక స్వాలంబన కోసం పెద్దపీట వేస్తున్నమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గొప్పలు చెబుతున్నా వారి హక్కులను, చట్టాలను రక్షణ కల్పించ డంలో పూర్తిగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్ ఆరోపించారు. శనివారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మహిళల ఎదుర్కొంటున్న సమస్యల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై త్వరలో ఉద్యమ కార్యచరణ రూపొందిస్తామని తెలిపారు. అనంతరం మహిళలను వ్యవసాయ కార్మిక ఆధ్వర్యంలో గుడిపూడి నారాయణమ్మ , మహమ్మద్ ఉషన్ బీ లకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ రాములమ్మ స్థానిక సిపిఎం నాయకులు కూరెళ్ల నర్సింహ్మ, కృష్ణారెడ్డి, మెతుకు అంజయ్య, గుండు లక్ష్మీ, అలివేల సావిత్రమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ శక్తి అసాధారణమైనది

## నీడ్స్ ఎన్‌జి వి అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నీడ్స్ ఎన్ జి వో ఆధ్వర్యంలో హెల్త్ సూపర్ వైజర్ లకు, అంగన్ వాడి టీచర్ లకు, ఏ ఎన్ ఎం లకు, ఆశా కార్యకర్తలకు సన్మానోత్సవం

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** మోటకొండూర్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నీడ్స్ యన్జీవో ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులైన హెల్త్ సూపర్ వైజర్ లకు, అంగన్ వాడి సూపర్ వైజర్ లకు,అంగన్ వాడి టీచర్లకు, ఆశా కార్యకర్తలకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి సేవలను కొనియాడడం జరిగింది.

ఈ సందర్భంగా నీడ్స్ యన్జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ స్త్రీ శక్తి అసాధారణమైనది అని అణచివేతను అదిగమిస్తూ వివక్షత ఎదుర్కొంటూ ఎంతో మంది స్త్రీ మూర్తులు ఉన్నతమైన పదవులు నిర్వహిస్తూ సమాజానికి కీలకమైన సేవలు అందిస్తున్నారు అని మాహిళా సాధికారత సాధించినప్పుడే మహిళా లోకానికి నిజమైన మహిళా దినోత్సవం అని అన్నారు. స్త్రీ తన శక్తి యుక్తులతో కుటుంబాన్ని సమాజాన్ని నడిపిస్తున్న స్త్రీ మూర్తులం దరికి వందనాలు తెలియజేయడం జరుగుతుంది అన్నారు. సమా జంలో ప్రతి వ్యక్తి మహిళా లోకాన్ని గౌరవించి ఈ కార్యక్రమంలో నీడ్స్ యన్ జీవో అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, సీ డబ్ల్యూ సీ మెంబర్ కూనగాళ్ల మల్లేశం, యన్ కె యస్ ఫౌండేషన్ చైర్మన్ నల్ల చంద్ర స్వామి మాదిగ,పి యల్ వి మౌలానా, మహిళా ఉద్యోగులు హెల్త్ సూపర్ వైజర్‌లు సృజన, ఏ ఎన్ ఎం ధనమ్మ,అంగన్ వాడి టీచర్‌లు పంతుల శోభ, యం పద్మ, మహాలక్ష్మీ, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# ఇంద్రపాలనగరంను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్

**రామన్నపేట: మార్చి 08(వార్త వేదిక సూర్య)** ఇంద్రపాలనగరంలో శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారిన ఆసీఫ్ నహర్ కాల్వ బ్రిడ్జి తూములను మరమ్మతు చేసి, నూతన వంతెన నిర్మించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఇంద్రపాలనగరంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామసమస్యలపై పరిశీలన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా చెరువు సమీపంలో ఉన్న నిజాం కాలం నాటి వంతెనను పరిశీలించడం జరిగింది. సందర్భంగా మాట్లాడుతూ గత 120 ఏళ్ళ క్రితం నిర్మించిన పాతకాలం నాటి వంతెనకు నిర్మించిన తూములు శిథిలావస్థకు చేరి రైతాంగం, మత్స్యకారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు.వేలాది ఎకరాలకు సాగు నీరు అందించే కాల్వ పట్ల ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం తగదన్నారు.చరిత్రలో ఇంద్రపాలనగరానికి ప్రత్యేకత ఉన్నది. విష్ణు కుండీలు రాజదానిగా చేసుకొని పరిపాలించారు కావున పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు.

అనంతరం స్థానిక పాలకేంద్రం వద్ద పాడి రైతులతో మాట్లాడి మదర్ డైరీ ఆస్తులను కాపాడాలని పెండింగ్ పాల బిల్లులను విడుదల చేయాలని 11న జరిగే కలెక్టరేట్ ముందు ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కమిటీ సభ్యులు మీర్ ఖాజా అలీ, శాఖ కార్యదర్శి గన్నెబోయిన శ్రీనివాస్, సీనియర్ నాయకులు కొంగరి నర్సింహా, కంటేశ్వర్ రమేష్ రాధారపు మల్లేశం,వెలకుర్తి జానాచారి,బోనగిరి శ్రీనివాస్, కొమ్మగోని అశోక్,నాగు నర్సింహా,మత్యకారులు పబ్బు మల్లేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.








# సాయి చైతన్య పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మోత్కూరు 08( వార్త వేదిక సూర్య):** మోత్కూరు పట్టణంలోని సాయి చైతన్య ఉన్నత పాఠశాలలో మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయులందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరస్పాండెంట్ బుర్రెడ్డి కవిత, డైరెక్టర్ బుర్రెడ్డి రవీందర్ రెడ్డి లు మాట్లాడుతూ భారతదేశంలో స్వాత్రంత్రం 77 సం.. దాటినా సమహిళలు ఇంకా వివక్ష కు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి సమాజంలో పురుషులతో పాటు మహిళ గౌరవించే బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందన్నారు. చట్ట సభలలో మహిళలను రాణించాలని ప్రజా ప్రతినిధులు చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిలిగొండ సైదులు, రవీందర్ రెడ్డి, పాషా , రవి, లక్ష్మీ ప్రసన్న సాగా రిక, పూజ, స్వాతి, సంపూర్ణ, నసీమ నీల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# బా.జ.పా ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం వేడుకలు


**మోత్కూరు, మార్చి 08 (వార్త వేదిక సూర్య):** భారత దేశంలో మహిక సాధికారత కోసం మహిళలను ఆర్థిక, సామాజిక మానసికంగా ఉండే విధంగా సమాజంలో వారి పాత్ర కీలక పాత్ర ను గుర్తించడానికి భారత దేశానికి ప్రధాని నరేంద్రమోడీ



భేటి బచావో భేటి పడావో , ముద్ర స్టాండప్ ఇండియా మిషన్, సుకన్య సమృద్ధి యోజన అనేక కార్యక్రమాలు చేపట్టారని బా.జ.పా.పట్టణ అధ్యక్షురాలు చాడ మంజుల, కొణతం నాగార్జున రెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కో..కన్వీనర్ కూరాకుల వెంకన్న అన్నారు. శనివారం నాడు మోత్కూరులో బా.జ.పా.పట్టణ కమిటీ ఆధ్వ ర్యంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మహిళ రేషన్ డీలర్లను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బా.జ.పా.జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా, స్థానిక నాయకులు పోచం సోమయ్య, ఏషా బోయిన రమణ, వనం రేణుక, జినుకల దశరథ కందుకూరి ప్రకాష్, పోల్కం శివ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లక్ష పుష్పార్చన

**భూదాన్ పోచంపల్లి,మార్చి 8,( వార్తా వేదిక సూర్య):** మండలంలోని కనుముకుల గ్రామంలో పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర బ్రహ్మో త్సవాలలో భాగంగా శనివారం లక్ష పుష్పార్చన కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. ఆలయంలో తిరువీధి ఉత్సవం, హెూమం, తీర్థ ప్రసాద గోష్టి, ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి . ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి , మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి ,నాయకులు కోట భూపాల్ రెడ్డి,రంగ మదు, గట్టు పాండురంగారెడ్డి,నూకల లింగస్వామి, కోట సత్తిరెడ్డి, పాక నరసింహ మట్టి పల్లి ఐలయ్య , భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 08-03-2025, శనివారం**

**శ్రీస్వామి వారి ఆదాయము రూ: 32,83,583/-**

**శ్రీ స్వామి వారికి 1410 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 70,500/- |
| ప్రధాన బుకింగ్ | - | 48,900/- |
| కైంకర్యములు | - | Nill/- |
| సుప్రభాతం. | - | 3,200/- |
| బ్రేక్ దర్శనం. | - | 3,21,300/- |
| వ్రతాలు | - | 1,92,000/- |
| వాహన పూజలు | - | 6,300/- |
| VIP దర్శనం | - | 5,70,000/- |
| ప్రచారశాఖ | - | 22,950/- |
| పాతగుట్ట | - | 41,240/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,98,000/- |
| యాదఋషి నిలయం | - | 91,350/- |
| సువర్ణ పుష్పార్చన | - | 105,200/- |
| శివాలయం | - | 11,000/- |
| శాశ్వత పూజలు. | - | 30,000/- |
| పుష్కరిణి | - | 1500/- |
| ప్రసాదవిక్రయం | - | 13,02,030/- |
| లాకర్స్ | - | 360/- |
| అన్నదానం | - | 20,553/- |
| విమాన గోపురం | - | Nill/- |
| లీజెస్ | - | Nill/- |
| ఇతరములు | - | 47,200/- |



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY










## సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులకు సన్మానం

**రామన్నపేట, మార్చి 08(వార్తా వేదిక సూర్య):** అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవ సందర్భంగా సిఐటియు రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మహిళా కార్మికులు సన్మానం చేయడం జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గౌరిగి స్వాములు మాట్లాడుతూ శ్రామిక మహిళా శక్తి గొప్పదని శ్రమలో మహిళల పాత్ర కీలకమని అన్నారు. కేవలం మహిళా దినోత్సవం రోజే కాకుండా ప్రతిరోజు మహిళా దినోత్సవం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నకిరేకంటి రాము, హమాలీ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బూడిద బిక్షం, గ్రామపంచాయతీ శ్రామిక మహిళా కార్మికులు కాడ యాదమ్మ,గాదె మంగమ్మ, నకిరేకంటి వసంత జోగు లక్ష్మి,నకిరేకంటి ప్రమీల,కొమ్ము లక్ష్మమ్మ,కొమ్ము కవిత,పద్దల ధనమ్మ గాదె భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాధ రాజు ఆధ్వర్యంలో మోటకొండూర్ గ్రామ




పంచాయతీ మహిళా సిబ్బందిని శాలువాలతో సన్మానించారు, అనంతరం బిజేపి జిల్లా నాయకులు తండ క్రిష్ణ ఆధ్వర్యంలో మోటకొండూర్ గ్రామ పంచాయతీ సిబ్బంది ని వేర్వేరుగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ, బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి 50కిలోల బియ్యం పంపిణీ

**మోటకొండూర్/వార్తా వేధిక సూర్య:** మోటకొండూరు మండల ఈనాడు రిపోర్టర్ బోజ్జరమేష్ మాతృమూర్తి బోజ్జ చంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకోని కంది శశిధర్ రెడ్డి పౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ వెంకట్



రాం రెడ్డి ఆధ్వర్యంలో 50కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బండి రమేష్, బోజ్జ రమేష్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు స్నేహితులు పాత్రికేయ మిత్రులు తదితదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వ పరిపాలన దినోత్సవం

**భూదాన్ పోచంపల్లి, మార్చి 8(వార్తా వేదిక సూర్య):** మండలంలోని జిబ్లక్ పల్లి గ్రామంలో చైతన్య గ్రామర్ స్కూల్లో స్వపరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా




నిర్వహించారు, విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు, ప్రజా ప్రతినిధులు, అధికారులుగా అబి నయించి అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండంట్ పంతంగి భాస్కరా చారి, ఇంచార్జి శ్రవణ్ కుమార్ ,ఉపాధ్యాయనీలు జ్యోతి, రుక్మిణి, కళ్యాణి, పద్మ, సుజాత, సరిత, వనిత, మనీష, లావణ్య, అఖిల విద్యార్థుల తల్లి దండ్రులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలు

**తుర్కపల్లి, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):** తురకపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని శ్రీ విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్స్ దశరథ కౌసల్య, డైరెక్టర్ ప్రతిభ, ప్రిన్సిపల్ సకినాల వెంకటప్రసాద్, ప్రసన్న, విజయలక్ష్మి, శైలజ, లావణ్య, శిరీష, రాజేశ్వరి, జకియా, కల్పన, ఉమారాణి, రాజశ్రీ ,రంజన, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం సంబరాలు

**భువనగిరి,మార్చి 8 (వార్తా వేదిక సూర్య):** హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండలంలోని మాసాయిపేట గ్రామంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెరిటేజ్ జోనల్ హెడ్ సిహెచ్ సత్యనారాయణ గారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలతో పాటు పాడి పరిశ్రమలో కూడా ముందంజలో ఉన్నారని.ఈ పాడే పరిశ్రమతోనే పిల్లల చదువులు ఇంటి అవసరాల కోసం పాడి పరిశ్రమ ఎంతో సహాయపడుతుందని అదేవిధంగా హెరిటేజ్ డైరీ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రైతుల యొక్క ఆదాయం రెట్టింపు చేయడం కొరకు ఆర్థికంగా మరియు సామాజిక భద్రతను కల్పిస్తుందన్నారు. అదేవిధంగా హెరిటేజ్ డైరీ మొత్తం భారత దేశంలోని 13 రాష్ట్రాలలో 3 లక్షల పైగా రైతులతో ఒక రోజుకు 19 లక్షల లీటర్ల పాలను సేకరిస్తుందని అందుకు అనుగుణంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరిలో హెరిటేజ్ పాల శీతలీకరణ కేంద్రం ద్వారా ఒక రోజుకు 11వేల లీటర్ల పాలను 850 మంది రైతుల నుండి 42 గ్రామాలకు ద్వారా




పాలను సేకరిస్తున్నట్టు ఆయన తెలిపారు. పాలు పోసే ప్రతి రైతుకు నేరుగా రైతు యొక్క బ్యాంకు అకౌంట్ లోనే పాల బిల్లులను జమ చేయడం జరుగుతుందన్నారు. పాలు పోసే ప్రతి రైతుకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్టు ఆయన తెలియజేశారు. హెరిటేజ్ డైరీ నుండి సబ్సిడీ ద్వారా దానా మరియు క్యాల్షియం మినరల్ మిక్చర్ ను అందజేస్తున్నామన్నారు. అనంతరం మహిళ దినోత్సవం సందర్భంగా మాసాయిపేట గ్రామంలోని హెరిటేజ్ పాల సేకరణ కేంద్రం అధికారిని కోలా అక్షయ మరియు రాజపేట మండలంలోని సోమవారం గ్రామానికి చెందిన శీలం శ్రావణీలను రైతుల సమక్షంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తెలంగాణ రీజినల్ హెడ్ వరప్రసాద్ భువనగిరి డైరీ మేనేజర్ ఎలిమినేట్ కిరణ్ వెటర్నరీ అసిస్టెంట్ లు బాలరాజ్. లక్ష్మణ్ సూపర్వైజర్ రాజేష్ మరియు 30 మంది రైతులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం లోక ఆదాలతో సమస్యల పరిష్కారం

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎస్.శిరీష

**రామన్నపేట, మార్చి 08 (వార్తా వేదిక సూర్య):** రాజీమార్గమే రాజ మార్గము లోక ఆదాలత్ లతో సమస్యలు పరిష్కారం చేసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్ శిరీష అన్నారు. రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని క్షణికావేశంలో, భూమి పంచాయతీలు, డబ్బుల పంచాయతీలు కోర్టుకు విపరీతంగా వస్తున్నాయని, వస్తున్నటువంటి



సమస్యలు క్షణికావేశములో చేసినటువంటి నేరాలను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని కోర్టు చుట్టు తిరగడం ద్వారా ఒక్కరే గెలుస్తారు రాజీ చేసుకుంటే ఇద్దరు గెలుస్తారు అని అన్నారు. రాబోయే కాలంలో లోకదాలతో వినియోగించుకోవాలని సమస్యలు పరిష్కరించుకోవాలని వారు అన్నారు. ఈ సందర్భంగా 165 కేసులు పరిష్కారం అయ్యాయని వారు తెలిపారు.
ఈ కార్యక్రమంలో భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎండి మజీద్, సిఐ వెంకటేశ్వర్లు, సీనియర్ అడ్వకేట్స్ జినకల ప్రభాకర్, మామిడి వెంకట్ రెడ్డి, డి సత్తయ్య ,శ్రవణ్ కుమార్, రమేష్, ఎస్బిఐ మరియు ఇతరబ్యాంకు ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలో ట్యాంక్ బండ్

**వలిగొండ మార్చి 8 (వార్తా వేదిక సూర్య):** నేడు ట్యాంక్ బండి పై గల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద మిలియన్ మార్చ్ స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవం, సంక్షేమం, తెలంగాణ పునర్నిర్మాణం కోసం జరిగే ప్రతిజ్ఞ దివాస్ ను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ఒక పత్రికా ప్రకటన విడుదల చేసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షను ప్రభుత్వం వెంటనే నెరవేర్చే దిశగా అడుగులు వేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల పోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులు చేస్తున్న అనేక పోరాటాలను ప్రభుత్వం గుర్తించి ఉద్యమకారులను ఆదుకోవాలని, ఉద్యమకారులకు 25 వేల రూపాయల పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని, ఇందిరమ్మ ఇండ్లలో



ప్రత్యేక కోటాను తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలని ఆయన అన్నారు. మండలంలోని తెలంగాణ తొలి, మలిదశ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రతిజ్ఞ దివాస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ

- శ్రీ ఆంజనేయ, సీతారాముల ఆలయంలో సీసీ కెమెరాల ప్రారంబించిన ఎస్ ఐ నాగరాజు డి.సి.సి ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి
- దాత సుదర్శన్ దాతృత్వం అభినందనీయం

**మోత్కూరు మార్చి 08( వార్త వేదిక సూర్య):** ఆలయాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలను నియంత్రించ వచ్చని, నేరాల నియంత్రణకి ప్రతి ఒక్కరు సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఎస్ ఐ దొమ్మేటి నాగరాజు అన్నారు.మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎన్నారై ,రాపోలు సుదర్శన్ ఆర్థిక సహకారం రూ.31 వేలతో శ్రీ ఆంజనేయ,సీతారాముల ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఎస్ ఐ నాగరాజు,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి,దాత తల్లి రాపోలు సుదర్శన్ మాతృమూర్తి సుగుణమ్మ ల చేతుల మీదుగా ప్రారంభించారు.దాత



సుదర్శన్ దాతృత్వం అభినందనీయమని ఎస్ ఐ కొని యాడారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు రాపోలు పరందాములు, శోభారాణి, ఆలయ కమిటీ ప్రతినిధులు దంతురి కృష్ణ,పల్లెర్ల వెంకన్న,మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు,ప్రతినిధులు ధబ్బేటి సోంబాబు, అనంతుల అశోక్,మెంట నగేష్ ,బుంగపట్ల సుదర్శన్, శివ కుమార్‌లు పాల్గొన్నారు.

## పద్మశాలి మహాసభను జయప్రదం చేయాలి

**వలిగొండ, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):** నేడు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న 17వ అఖిల భారత పద్మశాలి మహాసభను జయప్రదం చేయాలని పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు సత్యనారాయణ అన్నారు. శనివారం మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మహాసభ పోస్టర్ ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ పద్మశాలీల సమస్యల పరిష్కారానికి నిర్వహించనున్న ఈ మహా సభకు ఈ ప్రాంతం నుండి పద్మశాలి బాంధవులు, పద్మశాలి కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తౌవుటం నరహరి, సాయిని యాదగిరి, దొంత శంకరయ్య, గర్దాసు నర్సింహ్మా, గంజి బాలనర్సింహ్మా, ఐటిపాముల కుమార్, ఐటి




పాముల ప్రభాకర్, మిర్యాల భాస్కర్, వెంకటేశం, ఒంగరి రమేష్, విఘ్నేశ్, గంజి వెంకటేశ్వర్లు, ఎల గందుల లెనిన్, దొంత శ్యామ్ సుందర్, రచ్చ సంతోష్, మధు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై సిపిఎం పోరుబాట

**గట్టుప్పల, మార్చి 8 (వార్త వేదిక సూర్య):** సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సిపిఎం పోరుబాట నిర్వహిస్తున్నట్లు సిపిఎం నల్గొండ జిల్లా సెక్రటేరియట్



సభ్యులు బండ శ్రీశైలం తెలిపారు. సిపిఎం మండల కమిటీ సమావేశానికి హాజరై వారు మాట్లాడుతూ గట్టుప్పల మండల వ్యాప్తంగా ఉన్నటువంటి గ్రామ సమస్యలపై పోరుబాట ఈనెల 10 నుంచి 28 వరకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార సాధనకై తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నాలు రిలే నిరాహార దీక్షలు చేపట్టాలని శ్రీశైలం పిలుపునిచ్చారు. ఈ నెల 28 న నల్గొండ కలెక్టరేట్ కార్యాలయం ముందు మహా ధర్నా విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, సిపిఎం సీనియర్ నాయ కులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పరస గోని యాదగిరి, కర్నాటి వెంకటేశం ,రావుల నరసింహ పెద్దగాని నరసింహ, వల్లూరి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



## మహిళ హక్కుల రక్షణ కోసం ఉద్యమించాలి

**మోత్కూరు మార్చి 08 (వార్త వేదిక సూర్య):** సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్నా వివక్షత , అణిచివేత నుండి విముక్తి సాధించటంతో పాటు సమాజంలో అభివృద్ధి బాగస్వాములు అయ్యేవిధంగా మహిళలు ఒక్కటై ఉద్యమాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కమిటీసభ్యులు బొల్లు యాదగిరి అన్నారు.శనివారం నాడు అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా మోత్కూరు మండలంలోని పాటిమాట్ల గ్రామంలో మాజీ సర్పంచ్ బండ రామ “ను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు, గ్రామశాఖ కార్యదర్శి కురిమేటి యాదయ్య మెతుకు సైదులు సోమయ్య సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.,

## మహిళలు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి


**మోత్కూరు మార్చి 08(వార్త వేదిక సూర్య):** హిళలను అన్నివిధాలుగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని ఎం.పి.ఓ.జనార్ధన్ రెడ్డి అన్నారు.శనివారం అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో ప్రత్యేక మహిళలతో గ్రామ



సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్వాక్రా మహిళలకు రుణాలు అందించటంతో పాటు రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్ళతోపాటు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతున్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా

**మోత్కూరు (అడ్డగూడూరు) 08(వార్త వేదిక సూర్య):** రాష్ట్రంలో మహిళలను కోటిమంది మహిళలను కోటీశ్వరులను చేయడామే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారిశెట్టి



మల్లేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కప్పల రాజేష్ మండల అధ్యక్షుడు బైరెడ్డి సందీప్ రెడ్డి లు అన్నారు శనివారం అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా గ్రామ పంచాయితీ పారిశుద్ధ్య సేవలు అందిస్తున్న మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధికారత లింగ సమనత్వం సాధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్నింటిలోను మహిళలకే ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు..ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పూలపల్లి సోమిరెడ్డి, వర్కింగ్ అధ్యక్షుడు కడారి రమేష్ , బీసీ సెల్ అధ్యక్షుడు నాగులపల్లి రమేష్, బైరెడ్డి అనంత రెడ్డి, తుప్పతి మధు, జి.రవి, సి.హెచ్ తిరుమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY









## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 8.( వార్త వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కోరారు. మహిళ సాధికారిక కోసం కృషి చేయాలని తెలిపారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి డీజీఎం దొంతి రెడ్డి రమణారెడ్డి ఏజీఎం మా రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ప్రిన్సిపాల్ శ్రీమతి దివ్య రెడ్డి ఏవో తరుణ్ రెడ్డి కోఆర్డినేటర్లు ఏడీలు వీపీలు మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు పోలీస్‌ల నిరంతరం కృషి

**- సిఐ నవీన్ కుమార్**

**నాంపల్లి స్థానిక పోలీస్ స్టేషన్‌లో మహిళా సిబ్బందినీ సన్మానించిన సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ శోభన్ బాబు..**

**నాంపల్లి మార్చి 8 న్యూస్ (వార్త వేదిక సూర్యా):** మహిళాల రక్షణ కొరకు పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకొని వారి రక్షణకు నిరంతరం కృషి చేస్తున్నట్లు నాంపల్లి సిఐ నవీన్ కుమార్ అన్నారు. శనివారం మహిళా దినోత్సవ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో




పనిచేస్తున్న మహిళా సిబ్బంది నీ ఆయన సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి స్విట్లను పంచిపెట్టుకున్నారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందు తరాల వారికి ఆదర్శంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శోభన్ బాబు, సిబ్బంది నరసింహ, వెంకన్న, సంధ్య, తదితరులున్నారు?

## నల్లగొండ టూ టౌన్ ఎస్‌హెచ్‌ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఎర్ర సైదులు



**నల్లగొండ జిల్లా బ్యూరో,మార్చి 8(వార్త వేదిక సూర్య):** నల్లగొండ టూ టౌన్ ఎస్ హెచ్ ఓగా ఎస్ఐ ఎర్ర సైదులు శనివారం బాధ్యతలు స్వీకరిం చారు. ఈయన 2012 బ్యాచ్‌కి చెందిన వారు గతంలో హుజూర్నగర్ సూర్యాపేట వివిధ పోలీస్ స్టేషన్లలో పనిచేశారు. గతంలో పనిచేసిన టూ టౌన్ ఎస్సై రావుల నాగరాజు నల్లగొండ వి ఆర్ కు బదిలీ అయ్యారు.

## అభయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా గణపతికి తొలి పూజ

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 8.( వార్త వేదిక సూర్య):** 41 వ వార్డు శ్రీనివాస్ నగర్ కాలనీ నల్లగొండలోని అభయాంజనేయ స్వామి నూతన ఆలయ ప్రారంభోత్సవం



సందర్భంగా శనివారం నుండి మూడు రోజులు నిర్వహించనున్న యజ్ఞానికి ఆరంభంగా తొలి గణపతి పూజలో బిజెపి పార్టీ నాయకులు లోకనబోయిన రమణ ముదిరాజ్ దంపతులు, స్థానిక కౌన్సిలర్ కేసాని వేణుగోపాల్ రెడ్డి దంపతులు, పబ్బతి యాదయ్య, కాటమయ్య, సాగర్, రాజేష్, కంచనపల్లి విద్యాసాగర్ రెడ్డి,శ్రీనివాస చారి, రాజు, కోటి, గాయత్రీ,ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానికులు పాల్గొని కంకణం ధరించటం జరిగింది.

# ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా జయప్రదం చేయండి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున.**

**దోమలపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 8.( వార్త వేదిక సూర్య):** గత 20 ఏళ్లుగా భూమి కొనుగోలు చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిన ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని" వెంటనే పేదలకు పంపిణీ చేయాలని ఈ నెల 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున తెలిపారు. శనివారం నల్లగొండ మండలం దోమలపల్లి గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం పదిహేళ్లుగా నిర్లక్ష్యానికి గురిచేసిందని పేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయలేదని డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కలగానే మిగిలిపోయాయని అన్నారు.

ఎన్నో ఆశలతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే



సంవత్సరం దాటినా కనీసం పేదల పక్షాన మాట్లాడే పరిస్థితి లేదని విమర్శించారు కట్టిన ఇండ్లను కూడా పంపిణీ చేయలేని అసమర్ధ పాలకులుగా మారారని అన్నారు. నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రులు స్థానిక మంత్రి కనీసం ప్రజా సమస్యలపై పట్టించుకునే పరిస్థితులు లేవని తెలియజేశారు. ఎన్ని పర్యాయలు ప్రజలు విన్నవించిన ఉలుకు పలుకు లేదన్నారు.

ఈనెల 24, 25 తేదీలలో మండల కేంద్రాలలో రిలే నిరాహార దీక్షలు 28న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పేదలతో కలిసి పెద్ద ఎత్తున మహా ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు .జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పందించి మౌలిక సదుపాయాలు మంచినీరు మురికి కాలువలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన నేటికీ అమలకు నోచుకోలేదని అన్నారు. వెంటనే సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నలపరాజు సైదులు మండల కమిటీ సభ్యులు సత్యనారాయణ శాఖ కార్యదర్శి మేడి నరసింహ, కాసాని స్వామి, గాదే యాదయ్య, గాదె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సమానత్వంకై సమరమే ఉమెన్స్ డే...

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 8.( వార్త వేదిక సూర్య):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే కేవలం సంబరం మాత్రమే కాదు అది సమానత్వం కోసం సాగిన సమరమే ఉమెన్స్ డే గా గుర్తించాలనీ మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ అనిత ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పాలడుగు ప్రభావతి అన్నారు. శనివారం

ఐద్వా నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య భవన్ భవనంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి అధ్యకతన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవంగా జీవించడం మాహక్కు సెమినార్ జరిగింది. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ పని గంటలు తగ్గాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పని ప్రదేశాల్లో మహిళలలకు భద్రత కల్పించాలని అంతర్జాతీయంగా మహిళలోకం గర్జించిన రోజు ఆనీ అన్నారు.ఆ మహిళా ఉద్యమానికి జర్మనీదేశానికి చెందిన వీరనారి క్లారా జెట్కిన్ నాయకత్వం వహించారనీ 1910మార్చి 8న న్యూయార్క్ లో జరిగిన ఇంటర్నేషనల్ ఉమెన్స్ కన్వెన్షన్ తమను మనుషులుగా గుర్తించాలని తమ పనికి తగిన వేతనం ఇవ్వాలని పని గంటలు తగ్గాలని సుమారు 130 దేశాలను ఆహ్వానించి ఆమె నాయకత్వంలో ఏర్పడిన సమావేశ దినమే ఇంటర్నేషనల్ ఉమెన్స్ డే అని తెలిపారు. సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు సాటి మనిషిగా గౌరవం దక్కటం లేదనీ మతాలన్నీ మహిళను మనిషిగా గుర్తించలేదని వంటింటి కుందేలుగా మార్చయని అన్నారు. మహిళను చదువుకు దూరం చేసింది సంపదలో అధికారం లేదు. కుటుంబ ఆస్తికి అనర్హురాలుగా ప్రకటించింది. పురుషుడితో సమానమైన వేతనం ఇవ్వకుండా ఆడదానివంటూ అరకూలిచ్చి అవమానించింది పురుషుడి కామకాంక్ష తీర్చే యంత్రంగా మార్చిందని అన్నారు.

మాతృమూర్తి లేకుండా మానవ సమాజం లేదు సమాజ పునరుత్పత్తిలో ప్రముఖ పాత్ర పోశించింది మనుస్మృతి కాలమంతా మహిళను అన్ని రకాలుగా అణిచివేసింది స్త్రీ బాల్యంలో తండ్రి చాటున పెరగాలని, యవ్వనంలో భర్త పాదాల కింద పెరగాలని,భర్త మరణానంతరం వృద్ధాప్యంలో కన్నకొడుకుల కంట్రోల్లో ఉండాలని పేర్కొన్నది. స్త్రీ ఒంటరిగా రోడ్డుపై




తిరుగొద్దని వంటింటి కుందేలుగా పడి ఉండాలని వివాహనంత్రం భర్త ఏ కారణం చేత మరణించిన భర్త చితిలోనే భార్యను సజీవ దహనం చేయాలని సతీసహగమనం తెచ్చింది వితంతువైన స్త్రీకి తెల్ల బట్టలు కట్టించి గాజులు లేకుండా బొట్టు లేకుండా చీకటి గదిలో ఉంచాలని జీవితాంతం మరో వివాహానికి అనర్హులరాలని ప్రకటించిందని అన్నారు.

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి మహిళా మణులు తుపాకులు చేత బట్టి నైజాం నిరంకుశ పాలనపై సమరబేరి మోగించారని అన్నారు. వారి పోరాట స్ఫూర్తి నేటి తరం ఎంతో నేర్చుకోవాలని దేశంలో మెజారిటీ ప్రజలైన శూద్రులు అస్పృశ్యులు మహిళలకు చదువు నేర్పిన మొట్టమొదటి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే. మానవసేవయే మాధవ సేవగా భావించి తన తుది శ్వాస వరకు అట్టడుగు పేదలకు ఆరోగ్య సేవలు అందించిన గొప్ప మాతృమూర్తి మదర్ తెరిసా. కాకతీయ సామ్రాజ్యంపై కత్తిగట్టి అడవిని రక్షించి ఆదివాసులకి అప్పగించిన వీరనారీమణులు సమ్మక్క సారలమ్మలు మనకు స్ఫూర్తి ప్రదాతలే అన్నారు.

స్త్రీ పురుష సమానత్వం కోరేవారు చట్టసభల్లో 33% రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించాలి స్థానిక సంస్థల ఎన్నికలలో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి ఆడపిల్లలను పుట్టనీయాలి చదవనీయాలి ఎదగనియ్యాలి.

ప్రకృతిలో సంపదలోమహిళలకు సమన్యాయం దక్కాలి. అసమానతలు లేని సమ సమాజాన్ని స్వాగతించాలి. గౌరవంగా జీవించడం మా హక్కు అన్నారు. ఈ కార్యక్రమం లో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాధ, జిట్టా సరోజ,నిమ్మల పద్మ,ఉపాధ్యక్షురాలు తుమ్మలపద్మ,చెనబోయిన నాగమ్మ,సహాయ కార్యదర్సులు భూతం అరుణ,కారంపూడి ధనలక్ష్మి, ఎండీ సుల్తాన్, దామెర లక్ష్మి,ఇందిరా, వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయులు, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుంది

**ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 8.( వార్త వేదిక సూర్య):** ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం డైరీ నీ ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య శనివారం ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల మరియు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుటలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ముందుంటుందని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్



బీర్ల ఐలయ్య తెలిపారు.ఎస్సీఎస్టీఉపాధ్యాయుల పై చదువుల కోసం ఉన్న ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 342 ను పునరుద్ధరించాలని ఎస్సీఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తొంట సత్యనారాయణ గారు తెలుపగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారు మార్చి 12 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో చర్చిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన సలహాదారులు బండారు రవి వర్ధన్,రాష్ట్ర కార్యదర్శి గూడెపు పరుశ రాములు,యాదాద్రి జిల్లా అధ్యక్షులు బొడ్డు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు తమ హక్కులను తెలుసుకోవాలి...

**- గామ కార్యదర్శి రాజేశ్వరి**

**నల్లగొండ టౌన్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):** మహిళలు ఆర్థికంగా ఎదిగి సమాజంలో సమాన అవకాశాలు పొందాలని ఖాజీ రామారం గ్రామ కార్యదర్శి రాజేశ్వరి ఆకాంక్షించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నల్లగొండ మండలంలోని ఖాజీరామారం గ్రామంలో ఏర్పాటుచేసిన మహిళ దినోత్సవ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీగా నిలుస్తు ఆకాశంలో సగం..అవకాశాల్లో



సగమంటూ..మహిళలు తమ శక్తి సామర్థ్యాలతో అన్ని రంగాల్లో పురుషులతో సమానంగాదూసుకుపోతున్నారన్నారు..సంపూర్ణ మహిళా సాధికారిత దిశగా అడుగులు వేస్తున్నారని. ప్రతి మహిళ బయటకు వచ్చి తమ హక్కులను తెలుసుకోవాలని అదేవిధంగా ప్రతి మహిళ అక్షరాస్యత కలిగి ఉండాలని అప్పుడే అన్ని విషయాల పైన అవగాహన కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగర్ నకరకంటి సైదులు,మహిళలు బొడ్డుపల్లి సరిత, సుంకరి సాలమ్మ ,జయమ్మ, గో రీబి, సుంకరి సంధ్య, బొజ్జ పార్వతమ్మ , బొ జ్జి వెంకటయ్య ,పాలకూర దశరథ , కస్వ రాజు రమేష్, నారగోని సైదులు, చింత రవి తదితరులు పాల్గొన్నారు.

### కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ ఆమెరికా( కానా) ఆధ్వర్యంలో

## కొమ్మగోని శంకరయ్యకు 10, 000 ఆర్థిక సహాయం

**నల్లగొండ జిల్లా బ్యూరో, (వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా,చిట్యాల మండలం, వెలిమినేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు కొమ్మగోని శంకరయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి పడి గాయపడటం జరిగింది. ఇట్టి విషయం కానా స్థానిక ప్రతినిధి నాతి స్వామి, పొలగొని విజయ్ ద్వారా విషయం తెలుసుకున్న కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్టు సభ్యులు, వేంటనే వారి కుటుంబానికి రూ.10 వేల రూపాయల ఆర్థికసాయాన్ని మంజూరుచేసి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో (కానా) స్థానిక ప్రతినిధులు నాతి కాటమయ్య, నాతి స్వామి, అంతటి స్వామి, కేజీ కె ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పానుగుల అచ్చాలు, కేఎస్ జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న, మండల అధ్యక్షుడు మావిడి హనుమంతు, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు నాతి వెంకట్రామయ్య




చేతులమీదుగా బాధితుడు కొమ్మగోని శంకరయ్య కు అందజేశారు. సహాయం చేసినందుకు కానా సంస్థ ని కల్లుగీత కార్మికుల సంఘం తరపున, వారి కుటుంబం తరపున అభినందనలు తెలియజేశారు.






### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 8(వార్త వేదిక సూర్య):**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నల్గొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని స్థానిక తపస్ కార్యాలయం నల్లగొండలో తపస్ మహిళా వింగ్ కన్వీనర్ ఆకవరపు లతా కుమారి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా విచ్చేసిన డాక్టర్ ఇటికాల సింధూర మాట్లాడుతూ భారతీయ సమాజంలో మహిళలకు చాలా గౌరవం ఉందని, మహిళలు ఇంటి పని మరియు ఉద్యోగ పని రెండు నిర్వహిస్తూ చాలా పని ఒత్తిడికి లోనవుతున్నారన్నారు. ఈ క్రమంలో వారు అనారోగ్యాన్ని లెక్క చేయకుండా కూడా విధులు నిర్వహిస్తున్నారు. మహిళలకు ఆరోగ్యం పైన దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరు అన్నారు. అనంతరం ఆటల పోటీల్లో నిర్వహణలో గెలుచుకున్న వారికి బహుమతి ప్రధానోత్సవం చేయడమైనది .మరియు మహిళలకు వివిధ రంగాలలో సేవలందించిన మహిళలకు ఘనంగా సన్మానం చేయడమైనది.

ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రామన్నపేట ఎంఈఓ జ్యోతి ,జిహెచ్ఎం రమ, కో కన్వీనర్ పెరిక తులసి, జిల్లా కార్యవర్గ సభ్యులు రమాదేవి ,ఏళ్ల రజిత, మమత , సరిత మరియు,రేణుక, భారతి, శోభారాణి, స్వర్ణలత ,రామలింగమ్మ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు అలుగు పల్లి పాపిరెడ్డి ,జిల్లా అధ్యక్షులు ఇరుగు శ్రీరామ్, ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్ గౌడ్ ,కొండా లింగయ్య, కంచనపల్లి విజయ్ కుమార్ ,రాజశేఖర్ ,మురళి ,వెంకట్ రెడ్డి, బాలు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## ఘనంగా పూర్వవిద్యార్థుల ఆత్మీయుల సమ్మేళనము

**రామన్నపేట, మార్చి 08(వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండల పరిధిలోని నీర్నెముల గ్రామం లోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుకున్న 1999 నుండి 2006 సంవత్సర కాలంలో 1 నుండి ఏడవ తరగతి వరకు చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 19 సంవత్సరాల తర్వాత కలసి ఆత్మీయ సమ్మేళనము MG గార్డెన్స్‌లో నిర్వహించారు ఈ కార్యక్రమం అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించి కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు, ఉపాధ్యాయురాలు లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో వెంకటేశ్వర్లు సార్,వెంకన్న సార్,రాణి మేడం, శారదా మేడం, రూప మేడం, ఝాన్సీమేడం , భాస్కరచారి సార్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

**చౌటుప్పల్, మార్చి 8(వార్తా వేదిక సూర్య):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకూరల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అభినందన ఉత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు. అదేవిధంగా మహిళా ఆరోగ్యపైన సదస్సు నిర్వహించిన. కార్యక్రమం ముఖ్య






అతిథి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పైన దేశ సుసంపన్నత ఆధారపడి ఉంది. కావున మహిళలు తమ ఆరోగ్యము యెడల శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల పారిశుధ్య కార్మికులకు చీరలు అందజేసి అభినందన సన్మానము నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ శ్రీ మురళి గౌడ్ అధ్యక్షత వహించారు కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు బడుగు శ్రీరాములు చౌటుప్పల మండల ప్రజా పరిషత్ పూర్వ ఉపాధ్యక్షులు బొంగు జంగయ్య గౌడ్ చట్టం జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పాల్గొన్నారు

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి

**గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం సిపిఐ గుండ్రాంపల్లి శాఖ అందజేత**

**చిట్యాల, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):**
గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం.కృష్ణయ్య వినతి పత్రం



ఇవ్వడం జరిగింది. గ్రామంలో గల ఫస్ట్ వార్డ్‌లో డ్రైనేజీ సమస్యను, గ్రామంలో కోతుల బెడదను, దోమలకు మందు ప్రతి రోజు కొట్టాలని, వేసవి కాలపు దృష్ట్యా కృష్ణ వాటర్‌ను గ్రామ ప్రజలందరికీ అందించాలని డిమాండ్ చేశారు.








# చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలం

- చిన్న వయసులోనే పెద్ద రోగాలు...
- రోగ నిరోధక శక్తిని పెంచే చిరుధాన్యాలు..
- 21 రోజులలోనే రోగాల నియంత్రణ..
- మట్టి పాత్రలో ఆహారం, మంచి ఆరోగ్యానికి శ్రీకారం.
- నల్లగొండలో ఎగబడి తింటున్న చద్దన్నం.

**నల్లగొండ టౌన్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):**
ప్రపంచంలో రోగాలు లేని వ్యక్తి ఉన్నాడంటే అది నమ్మలేనీ నిజం సమాజంలో జీవిస్తున్న ప్రతి మనిషి కి ఏదో ఒక రోగం ఉంటుంది.. ఇది ఇప్పుడున్న జనరేషన్ పరిస్థితి. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మానవులు బిజీ బిజీగా గడుపుతూ ప్రస్తుత ఆహారపు అలవాట్లతో ప్రతి మనిషి ఏదో ఒక రోగంతో బాధపడుతున్నారు. రసాయనాలతో పండించిన ఆహారాన్ని తినడంతో కొత్త కొత్త రోగాల బారిన పడుతున్నారు. గతంలో మన తాత ముత్తాతలు మందులేని కూడు తిని ఎలాంటి రోగాల బారులు పడకుండా వంద సంవత్సరాలు జీవించారు. ప్రస్తుతం కాలం మారింది రకరకాల ఆహారాలు అందుబాటులో ఉండడంతో ఈ బిజీ లైఫ్ లో వండుకోవడం మానేసి రెస్టారెంట్ల హొటల్లో వైపు పరిగెత్తడంతో అనేకమైన రోగాలతో బాధపడుతున్నారు. గత 60 సంవత్సరాల క్రితం రసాయనాలు పంటలు జొన్నలు. రాగులు. సజ్జలు. కొర్రలు. తదితర చిరుధాన్యాలతో వండిన ఆహారాన్ని తీసుకోవడంతో అప్పటి మనసులకు ఇప్పటికే షుగరు. బిపి . రోగాల బారిన పడకుండా జీవిస్తున్నారు. కానీ ఇప్పటి జనరేషన్లో మనుషులు రోగంతోనే పుడుతున్నారు. చిన్న వయసులలో వయసులోనే అనేకమైన విచిత్రమైన రోగాలతో బాధపడుతూ తనువును చాలిస్తున్నారు. రోగాల బారిన పడకుండా జీవించాలంటే మళ్ళీ పాత కాలపు నాటి ఆహారపు అలవాట్లను అలవాటు చేసుకుంటే కొంతమేరకు ఆరోగ్యంగా జీవించే అవకాశాలు ఉన్నాయని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు. నేపథ్యంలో నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక ఎన్జీ కళాశాల ఎదుట మన చద్దన్నం వ్యవస్థాపకులు. పకృతి విశ్లేషకులు కందుల యాదగిరి ఆధ్వర్యంలో జొన్నలు కొర్రలు. రాగులు. సజ్జలు. తదితర చిరుధాన్యాలతో కూడిన ఆహారపు పదార్థాలను మట్టి పాత్రలో వండి స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. చిరుధాన్యాలతో వండిన ఆహార పదార్థాలకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. రోజుకు దాదాపు 1000 మంది ఈ ఆహారాల పదార్థాలకు అలవాటు పడి తమ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారని నిర్వాహకులు పేర్కొంటున్నారు. జొన్నలు కొర్రలు రాగులు సజ్జలతో కూడిన ఆహారాన్ని భుజించడంతో ఎంతోమంది బీపీ షుగర్ . థైరాయిడ్. క్యాన్సర్ ఊబకాయం వంటి వ్యాధుల నుండి ఉపశమనం పొందుతున్నారనీ పలువురు పేర్కొంటున్నారు. షుగరు. బిపి. థైరాడ్. వంటి వ్యాధులతో బాధపడుతున్న ప్రజలు చిరుధాన్యాలతో ఏర్పాటుచేసిన ఈ ఆహారాన్ని నెలరోజుల పాటు తీసుకోవడంతో ఈ రోగాల బారి నుండి దీనికి సంబంధించిన ఆధారాలు పూర్తిగా మా దగ్గర ఉన్నాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు. ఎంతోమంది వచ్చి ఇక్కడ వండిన ఆహారాన్ని భుజించడం ద్వారా మేము ఆరోగ్యంగా ఉన్నామని చెప్పడం




జరిగిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రోగాల బారి నుండి విముక్తి పొందాలని కోరుతున్నారు. ఏది ఏమైనప్పటికీ రోజు రోజుకి చిరుధాన్యాలతో ఏర్పాటుచేసిన ఆహార పదార్థాలకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని తెలిపారు.

### ఆరోగ్యంగా ఉండాలంటే చద్దన్నం తినాల్సిందే... దర్శ రవీందర్

చిరుధాన్యాలతో వండిన చద్దన్నం తినడంతో సంపూర్ణమైన ఆరోగ్యంగా జీవించొచ్చని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన దర్శ రవీందర్ తెలిపారు. నేను ఉద్యోగ రిత్య నల్లగొండలో నివాసం ఉంటున్నానని. ప్రతిరోజు జొన్నలు. సజ్జలు రాగులు, కొర్రలు . అరికెల తో ఉండిన ఆహారం తినడంతో ఒంట్లో ఉన్న రోగాలని నయమవు ఉన్నాయని తెలిపారు....

### చద్దన్నంతో సంపూర్ణమైన ఆరోగ్యం.. మాధగోని అశోక్.

మట్టి పాత్రలో వండిన చిరుధాన్యాల ఆహారాన్ని భుజించడంతో సంపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని నల్లగొండ పట్టణానికి చెందిన మాధగోని అశోక్ పేర్కొన్నారు.. ప్రతినిత్యం ఇక్కడికి వచ్చి మట్టి పాత్రలో వండిన ఆహారాన్ని తీసుకోవడంతో రోగాలన్ని నయమైపోతాయని పకృతి నుంచి వచ్చిన చిరుధాన్యాలతో వండిన చద్దన్నంన్ని అందుబాటులో తీసుకొచ్చిన నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అన్నారు..

### సామాన్యులకు అందుబాటులో చద్దన్నం...

అన్ని రకాల చిరుధాన్యాలతో వండిన ఆహారాన్ని సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా తక్కువ ధరతో మంచి ఆహారాన్ని అందించడం అభినందనీయమని పుట్ట మహేష్ అన్నారు..రోగాలన నివారణకై ఎనకట మన తాత ముత్తాతలు రసాయనాలు లేని పండించిన పంటలు తిని వందేళ్లు ఎంతో ఆరోగ్యంగా జీవించాలని. అదే తరహాలో రసాయనాలు ఉపయోగించని చిరుధాన్యాల పంటతో అన్ని రకాల ఆహార పదార్థాలను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు తమ ఆరోగ్యాలను మెరుగుపరుచుకుంటున్నారని తెలిపారు..

### రోగ నిరోధక శక్తిని పెంచేది చద్దన్నమే ... కే వై. గిరి

ప్రకృతి నుంచి వచ్చిన అన్ని రకాల చిరుధాన్యాలతో వండిన ఆహారం తినడం ద్వారా అన్ని వ్యాధులను అరికట్టవచ్చని మన చద్దన్నం వ్యవస్థాపకులు. ప్రకృతి విశ్లేషకులు కందుల యాదగిరి వెల్లడించారు. ప్రతిరోజు చిరుధాన్యాలతో వండిన ఆహార పదార్థాలను భుజించడం ద్వారా పెద్దల మాట చద్దన్నం మూట అన్న చందంగా మన శరీరంలో ఉన్న రోగాలన్నీ మటుమాయమైతాయని తెలిపారు. అన్ని రకాల పదార్థాలను మట్టి పాత్రలో వండి అందరికి అందుబాటులో ఉండే విధంగా ఈ స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఆరోగ్యంతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు..






## మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించినప్పుడే దేశం పురోగాభివృద్ధి సాధిస్తుంది

**తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ మాజీ చైర్మన్ వేణు రెడ్డి రాజు**

**చౌటుప్పల్, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):**
మహిళలు ఆర్థిక స్వలంబన సాధించినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ మున్సిపల్ ఛాంబర్ మాజీ చైర్మన్ వెనురెడ్డి రాజు అన్నారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు ఈ సందర్భంగా పురపాలక పారిశుద్ధ మహిళా కార్మికులను ఘనంగా చానాలతో సన్మానించారు మహిళా దినోత్సవ విశిష్టతను కార్మికులకు తెలియజేశారు.

సృష్టికి మూలం స్రీలు అలాంటి స్త్రీలను గౌరవిస్తేనే సమాజం ఉన్నత స్థితికి ద్రోహం పడుతుందని ఆయన అన్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపుమేరకు పద్యం బెల్టు షాపులను నిర్మూలిస్తున్నామని అన్నారు మహిళలతో రాజు ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య, పోలోజు శ్రీలత, తోర్పునూరి భవాని, కాసాని అయిలమ్మ యానాల రాధిక, సుర్వి మంజుల, ఝాన్సీ రాణి సువర్ణ లక్ష్మి పల్చం నిర్మల యామిని సూ రోజు శోభా నెక్కంటి అనూష జొన్నాల రమ జుక్కంటి రేవతి తదితరులు పాల్గొన్నారు.




## కలెక్టర్, ఉత్తం పద్మావతిలను సన్మానించిన శాసనమండలి చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు

**నల్గొండ బ్యూరో, మార్చి 8 (వార్తా వేదిక సూర్య):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి లను సన్మానించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఎమ్మెల్యేలు,యాదాద్రి, సూర్యపేట కలెక్టర్లు సన్మానించిన వారిలో ఉన్నారు.

# నారీశక్తిని నలుదిశలా వ్యాప్తి చేస్తున్న మహిళామణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**- బిజెపి జిల్లా అధ్యక్షులు**
**డా. నాగం వర్షిత్ రెడ్డి**

**నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చి 8.(వార్తా వేదిక సూర్య):**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాఎనాగం వర్షిత్ రెడ్డి ,విశిష్ట అతిథిలుగా డాఎఇటికాల సింధూర ,బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండేటి సరితా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డాఎ నాగం వర్షిత్ రెడ్డి



మాట్లాడుతూ అణచివేతను అధిగమించి అంతరిక్షం వరకు మహిళలు ఎదిగారు. సమాన అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తే మహిళలు రాణించని రంగమంటూ ఉండదని నిరూపిస్తున్నారు.

నారీశక్తిని ప్రోత్సహిస్తూ మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్న ప్రధాని మోదీ గారి నాయకత్వంలో మహిళలు మరింత పురోగమించాలని ఆకాంక్షిస్తూ.మహిళా సోదరీమణులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

సృష్టికి ఆధారం మహిళ,సహనానికి మారుపేరు మహిళ.అలాంటి మహిళామణులకు గౌరవమిస్తే..మీ మాతృమూర్తిని పూజించినట్లే అవుతుంది.అన్ని రంగాల్లో అన్నీ తానై దూసుకుపోతున్న మహిళలకు మనవంతుగా చేయూతనిద్దామని అన్నారు.'యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః' అని మన సంస్కృతి చెబుతుంది. ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారు అని దీని అర్థమన్నారు.పలువురి మహిళలను డా.నాగం వర్షిత్ రెడ్డి ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకురాలు కూతురు సత్యవతీ గారు,మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు రావెల్లి కాశమ్మ ,మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు తార ,మహిళా మోర్చా నాయకురాలు కూతురి విజయ , వనజ ,పోకల విజయ ,రామోజు విజయమ్మ ,పందిరి భాగ్యమ్మ ,నెవర్స్ నీరజా ,సున్నం పద్మ, శిరీష, వరలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు.

